
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com



20
కామారెడ్డి
గురువారం 3 ఆగస్టు 2017



వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్, పశు సంవర్ధక శాఖ అధికారి

రాష్ట్రంలో 70 కోట్ల చేప పిల్లల

పెంపకమే లక్ష్యం

- చేప పిల్లల సైజ్, బరువు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి
- 77 జలాశయాలు, 647 ట్యాంకులు, 468 కుంటల వినియోగం
- వీసీలో కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

20

వక్రమార్గం



ఆంధ్రజ్యోతి ప్రత్యేకం



జిల్లాలో గొర్రెల పంపిణీ పథకం వక్రమార్గం పడుతోంది. గొర్రెల పంపిణీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. గొల్ల, కుర్మలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. కొందరు అక్రమార్కులు ఈ పథకాన్ని వక్రమార్గం పట్టిస్తున్నారు. కోట్లాది నిధులు దళారుల పాలవుతున్నాయి. జిల్లాలో కొత్త దందాకు తెర లేపారు. జిల్లా సరిహద్దు రాష్ట్రాలైన కర్ణాటకలోని బీదర్, గుల్బర్గ, మహారాష్ట్రలోని నాందేడ్, పర్బని జిల్లాల్లో దళారులు సంబంధిత శాఖ అధికారులతో జతకట్టి బోగస్ కార్డులను సృష్టిస్తూ.. జిల్లాలోని గొర్రెల కాపర్ల నుంచి తక్కువ ధరకు గొర్రెలను కొనుగోలు చేస్తూ పక్క రాష్ట్రాల్లో కొనుగోలు చేస్తున్నట్లు రికార్డులు సృష్టిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1,223 గొర్రె యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడమే కాకుండా పక్క రాష్ట్రాల్లో నుంచి కొనుగోలు చేసిన గొర్రెలకు రూ. 13.57 కోట్లను పే అకౌంట్ చెక్కు రూపేనా చెల్లించారు. ఈ నిధుల్లో నుంచి చాలా మట్టుకు దళారులు, కొంత మంది అధికారుల మధ్య లక్షల రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పథకం నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి అధికారులతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

- జిల్లాలో కొత్త దందాకు తెరలేపిన దళారులు
- రీసైక్లింగ్ పేరిట మన గొర్రెలను మనకే విక్రయిస్తున్న అక్రమార్కులు
- దళారులతో జతకడుతున్న కొందరు సంబంధిత అధికారులు
- జిల్లాలో తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ.. మహారాష్ట్ర, కర్ణాటకలో ఎక్కువకు విక్రయం
- ఇతర రాష్ట్రాల్లో బోగస్ రైతులను సృష్టిస్తున్న దళారులు
- రైతుల పేరిట ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతాలు తీస్తున్న వైనం
- పథకం పేరిట లక్షల రూపాయలు దండుకుంటున్న అక్రమార్కులు
- జిల్లాలో ఇప్పటి వరకు పథకం కింద 1,223 గొర్రెల యూనిట్ల పంపిణీ
- కొనుగోలు చేసిన గొర్రెలకు గాను రూ.13.57 కోట్లు చెల్లించిన జిల్లా అధికారులు

20

ఏడాదిలోగా ఎస్సారెస్పీ

పునరుజ్జీవ పనులు పూర్తి

- వరద కాలువ, కాకతీయ కాలువ మధ్య 80 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు అందనున్న నీరు
- 20, 21, 22 ప్యాకేజీల కింద కామారెడ్డి, నిజామాబాద్.. 28, 29 ప్యాకేజ్ కింద నిర్మల్ జిల్లాలకు అందనున్న ఒక టీఎంసీ నీరు
- వరద కాలువ రెగ్యూలేటర్ వద్ద పైలాన్ ఆవిష్కరణ
- గెస్ట్‌హౌస్ పక్కన సీఎం బహిరంగ సభ
- నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

8



సీఎం సభా స్థలిని పరిశీలిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

అసంపూర్తిగా పాఠశాల భవనాలు

చెట్ల కిందే చదువులు

8



ముత్యంపేటలో చెట్ల కింద చదువుతున్న విద్యార్థులు

- నిర్మాణాలు పూర్తి కావు
- విద్యార్థులకు ఉపయోగపడవు
- లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలేశారు
- జిల్లాలోని ఉన్నత పాఠశాలలో నిర్మించిన భవనాల భవిష్యత్తు
- నిధులు సరిపోలేదని చేతులెత్తేసిన కాంట్రాక్టర్లు
- అదనపు నిధుల మంజూరు కోసం కృషి చేయని అధికారులు
- ఉన్నా ఉపయోగం లేని పరిస్థితి

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు శిథిలావస్థకు చేరడంతో ప్రభుత్వం నూతన భవనాలను మంజూరు చేసింది. కాంట్రాక్టర్లు కాంట్రాక్టు పనులు దక్కించుకొని పనులు మొదలు పెట్టి మధ్యలోనే నిలిపివేశారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

అటవీ భూముల్లో మొక్కలు నాటుతున్నాం

- బాయ్‌సాబ్, రేంజ్ అధికారి, గాంధారి



ఆంధ్రజ్యోతి: అటవీ భూముల్లో మొక్కలు నాటుతున్నారా?

రేంజ్ అధికారి: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరిత హారం కార్యక్రమంలో అటవీ భూముల్లో మొక్కలు నాటుతున్నాం. అంతే కాకుండా మొక్కలను సంరక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

ఆంధ్రజ్యోతి: గాంధారి రేంజ్ పరిధిలోని ఎన్ని హెక్టర్ల విస్తీర్ణంలో అటవీ భూమి ఉంది?

రేంజ్ అధికారి: రేంజ్ పరిధిలోని అటవీ భూమి 13,681.76 హెక్టార్లు మొత్తం 21 బీట్లు, 65 కాంపార్టు మెంట్లు, 10 ఫారెస్టు బ్లాక్‌లు, 5 సెక్షన్లు ఉన్నాయి. ఫారెస్టు రీ ఆర్గనైజింగ్ కాకముందు బాన్సువాడ మండలం నుంచి హన్మాజీపేట్, సింగితం, సంగోజిపేట్, ఎల్లారెడ్డి మండలం నుంచి వెల్లుట్ల, ముంబాజీపేట్, కొండాపూర్ గ్రామాల శివారులోని అటవీ భూములు గాంధారి రేంజ్ పరిధిలో ఉన్నాయి. ఇప్పుడు రీ ఆర్గనైజేషన్ అయిన తర్వాత ఈ గ్రామాలను ఆ రేంజ్ పరిధిలోకి మార్చడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: రేంజ్ పరిధిలో పూర్తి స్థాయి సిబ్బంది ఉన్నారా?

రేంజ్ అధికారి: 21 బీట్లకు గాను 10 మంది ఉన్నారు. ఐదు సెక్షన్లకు గాను 3 మంది ఉన్నారు. ఇంకా సిబ్బంది కావాల్సి ఉంది. పూర్తి సిబ్బంది ఉంటే విధులు నిర్వహించడానికి ఇబ్బందులు ఉండవు.

ఆంధ్రజ్యోతి: ఈ సంవత్సరం హరితహారంలో భాగంగా అడవుల్లో ఎన్ని లక్షల మొక్కలు నాటడానికి లక్ష్యం పెట్టుకున్నారు.?

రేంజ్ అధికారి: హరితహారంలో ఎనిమిది లక్షల మొక్కలు పెంచుతున్నాం. హరితహారంలో అన్ని గ్రామ పంచాయతీలకు మొక్కలను సరఫరా చేస్తున్నాం. కొంత మంది ఫారెస్టు నర్సరీల నుంచి రైతులు పొలం గట్లపై నాటడానికి టేకు మొక్కలను స్వయంగా దరఖాస్తు చేసుకొని తీసుకెళ్తున్నారు. వరకు ఇవి నాటడానికి సిద్ధంగా ఉంటాయి. ఇందులో ఫారెస్టుకు సంబంధించి ఉసిరి, నేరడు, చిమచింత, తాని, కరుణ, ఏగిసా, రోజ్‌హుడ్, టేకు, మద్ది తదితర మొక్కలను సిద్ధం చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: అటవీ ప్రాంతంలో గత సంవత్సరం, ఈ సంవత్స రంలో ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారు, ఇందులో ఎన్ని మొక్కలు బతికున్నాయి?

రేంజ్ అధికారి: గత సంవత్సరంలో ఐదు లక్షల మొక్కలను నాటడం జరిగింది. ఇందులో 62 శాతం మొక్కలు బతికి ఉన్నాయి. వర్షాలు కురిస్తే మొక్కలు బతుకుతాయి.

ఆంధ్రజ్యోతి: ఫారెస్టు భూములను కబ్జా నుంచి కాపడుతున్నారా?

రేంజ్ అధికారి: ఫారెస్టు భూములను కబ్జాల నుంచి కాపాడడం జరుగుతుంది. సిబ్బంది పూర్తిగా ఫారెస్టు భూములపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. ఎవరైన అటవీ భూములను కబ్జా చేస్తే వారి పై పీడీ యాక్టు నమోదు చేస్తున్నాం. అటవీ భూములను దున్నితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: ఫారెస్టు భూములకు ట్రెంచ్ ఏర్పాటు చేస్తున్నారా?

రేంజ్ అధికారి: ఫారెస్టు భూములకు సర్వే చేయించి ట్రెంచ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ట్రెంచ్ గట్టుపైన కొన్ని రకాల చెట్లను నాటడం జరిగింది.

- గాంధారి

సెల్‌ఫోన్‌లకు రక్షణ!



- మొబైల్ మన్నికకు వినియోగదారుల ప్రాధాన్యం
- మార్కెట్‌లో పలురకాల పౌచ్‌లు, స్టాండ్‌లు
- కొనుగోలుదారుల ఆసక్తికి తగిన మోడళ్లలో అందుబాటులోకి..

నిజామాబాద్ డెస్క్: సెల్‌ఫోన్‌ల వాడకం పెరిగింది. రోజు రోజుకూ మార్కెట్లోకి విలువైన ఫోన్లు విడుదలవుతున్నాయి. కంపెనీ ఏదైనా, మోడల్ ఏదైనా, రేటు ఎంతైనా తగు జాగ్రత్తలు తీసుకోకపోతే ఎంతో ఇష్టపడి కొనుగోలు చేసిన ఫోన్ ఇంట్లో గూట్లోకి చేరుతోంది. దీనికితోడు అసలే వర్షాకాలం. నీళ్ల పడినా.. చేయి జారినా సర్వీస్ సెంటర్‌కు చేరాల్సిందే. దీంతో సమయం, డబ్బు రెండూ వృథా అవుతాయి. అందులో ఉండే డాటా కూడా పూర్తిగా కోల్పోయే పరిస్థితి ఉంటుంది. కొన్నిసార్లయితే మరమ్మతు చేసే పరిస్థితులు లేక కొత్త ఫోన్ కొనుగోలు చేయాల్సి వస్తోంది. సెల్‌ఫోన్ వినియోగించే ప్రతి ఒక్కరికీ ఈ పరిస్థితి వచ్చి ఉంటుంది. అయినా ముందస్తు జాగ్రత్తలు తీసుకోక ఇబ్బందులు ఎదుర్కునే వారు ఎందరో ఉన్నారు.

రక్షణ చర్యలు తప్పని సరి....

ఎన్ని డబ్బులు పెట్టి కొన్నా సెల్‌ఫోన్‌కు తగిన రక్షణ చర్యలు తీసుకోకపోతే చాలాసార్లు నష్టపోవాల్సి వస్తుంది. సెల్‌ఫోన్‌పై నీళ్లు పడినా, చేయి జారి నీటిలో పడినా ఇక అంతే సంగతులు. ప్రస్తుతం సెల్‌ఫోన్‌తో కేవలం ఎదుటి వారితో మాట్లాడుతుకోవడానికే కాకుండా ఒక ల్యాప్‌ట్యాప్, కంప్యూటర్, ఆన్‌లైన్ లావాదేవీలు, షాపింగ్‌లు, ఆడియోలు, వీడియోలను వీక్షించడం వంటి చాలా రకాల పనులను చేస్తుంటారు. సెల్‌ఫోనే ఒక ప్రపంచంగా మారిపోయింది. ఇలాంటి సమయంలో ఫోన్‌లను ఎంతో జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉంది. అనువుగా, ఆకర్షణీయంగా ఉండే పౌచ్‌లు, స్టాండ్‌లు మార్కెట్‌లోకి అందుబాటులోకి వచ్చాయి. వీటి వల్ల రక్షణతో పాటు సౌకర్యవంతంగా ఉంటున్నాయి.

వివిధ మోడళ్లు లభ్యం...

సెల్‌ఫోన్ మోడల్స్‌కు అనుగుణంగానే సరిపడా పౌచ్‌లు, స్టాండ్‌లు అందుబాటులో ఉంటున్నాయి. సెల్‌ఫోన్‌కు ప్రత్యేకమైన స్టాండ్‌లు, స్టాండ్‌లను కలిగిన పౌచ్‌లను అమర్చి టేబుళ్లపై పెట్టుకుని చూసుకునే వీలుగా అందుబాటులోకి వచ్చాయి. వీటిని రబ్బరుతో తయారు చేయడం వల్ల చేతిలో నుంచి జారిపోకుండా ఉంటోంది. ఒకవేళ ప్రమాదవశాత్తు జారిపడినా నీళ్ల పోకుండా, దెబ్బతినకుండా ఉండే రక్షణగా ఉంటుంది. వీటి ధర సుమారు రూ.50 నుంచి రూ.200, రూ.300 వరకు అందుబాటులో ఉన్నాయి.

టెక్ ఫర్ యూ







మంగళగౌరీ వ్రతానికి శ్రావణమాసం శ్రేష్టమైనది..

● ఆధ్యాత్మికం



మంగళగౌరీ వ్రతం శ్రావణమాసంలో చేయడం ఎంతో శ్రేష్టమైనది. మహిళలు సౌభాగ్యం కోరుతూ పార్వతికి చేసే వ్రతమే మంగళగౌరీ వ్రతం. ఈ రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రీతికరమైన నైవేద్యాలను సమర్పించుకోవాలి. ముత్తయిదువులకు వాయినాలను ఇచ్చి, వారినుంచి ఆశీర్వచనాలు తీసుకోవడం మంచిది. ఉపవాస దీక్షను పాటిస్తూ మంగళగౌరీ వ్రతాన్ని సాయంత్రం చేయడం శ్రేష్టమని శాస్త్రం చెబుతుంది.

- నిజామాబాద్ కల్చరల్

Leader Voice

కారోబార్లను రెగ్యూలరైజ్ చేయాలి..

- సరాప్ మూర్తి, కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు, గాంధారి

లీడర్ వాయిస్



గాంధారి: గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న కారోబార్లను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవాలి. అలాగే కారోబార్లను రెగ్యూలరైజ్ చేయాలి. సంవత్సరాలుగా గ్రామ పంచాయతీల్లో వెట్టి చాకిరి చేస్తున్న కారోబార్ల సమస్యలను ప్రభుత్వమే తక్షణమే పరిష్కరించాలి. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సేవలు అందిస్తున్నాం. గ్రామాలకు ఏ అధికారి వచ్చిన ముందుగా కారోబార్లనే సంప్రదిస్తారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కారోబర్లను రెగ్యూలరైజ్ చేయాలి.

బ్రాహ్మణపల్లిలో జోరుగా మద్యం విక్రయాలు

● చోద్యం చూస్తున్న అధికారులు ● సిట్టింగ్‌లు జరిపినా పట్టించుకోరా?

తాడ్వాయి: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో జోరుగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ప్రతీ రోజు అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్న అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. గ్రామంలో మద్యాన్ని యథేచ్ఛగా విక్రయిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదంటూ గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మద్యం విక్రయిస్తున్న చోటే సిట్టింగ్‌లు నిర్వహిస్తూ వ్యాపారులు దందా నడిపిస్తున్న ఎక్సైజ్ అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి లైసెన్సులు లేకుండా మద్యాన్ని అక్రమ మార్గంలో విక్రయించి న అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెలువెత్తున్నాయి. గ్రామంలో విచ్చల విడిగా మద్యం దొరకడంతో యువత చెడుదారి పడుతుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క బ్రాహ్మణపల్లిలోనే కాకుండా మండలంలోని కరడ్‌పల్లి, ఎర్రాపహాడ్, ఎండ్రియాల్, కన్కల్, దేమికలాన్, చిట్యాల్, కొండాపూర్, గుండారం, ఆర్గొండ, సోమారం గ్రామాల్లో సైతం మద్యాన్ని విచ్చల విడిగా విక్రయిస్తున్నట్లు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై సమాచారం ఇచ్చినాపట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లో విరివిగా మద్యం లభించడంతో ఉపాధి హామీలో చేసిన పనులకు వచ్చిన డబ్బులతో మద్యానికి బానిసై డబ్బులు వృథా చేసుకుంటున్నారని మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గురుకుల పాఠశాలకు వంట సామగ్రి వచ్చేశాయ్...

ఫోటో న్యూస్



ధర్మారం(బి) పాఠశాలకు చేరుకున్న కొత్త గురుకులాల వంటసామగ్రి

డిచ్‌పల్లి: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించి కొత్త గురుకులాల ఏర్పాటు జరిగిన నేపథ్యంలో అందుకు అవసరమయ్యే విద్యార్థుల వంట సామగ్రి సాంఘిక సంక్షేమ ధర్మారం(బి) బాలికల పాఠశాలకు బుధవారం చేరుకున్నాయి. వీటిని కొత్తగా ఏర్పడిన గురుకుల పాఠశాల, కళాశాలలకు అధికారులు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాకుండా తయారు చేసిన వంటలకు హాస్టల్ విద్యార్థులకు వడ్డించేందుకనుగుణంగా ఉండే వస్తు సామాగ్రి కూడా పాఠశాలకు చేరుకున్నాయి. మరో రెండు రోజుల్లో కొత్త గురుకుల పాఠశాలలకు ఈసామగ్రిని చేరవేస్తామని రీజినల్ కో- ఆర్డినేటర్ తులసీదాస్ 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు.



'సింగూరు జలాలు నిజాంసాగర్ హక్కు'



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు బాణాల

బాన్సువాడ టౌన్ : సింగూరు జలాలు నిజాంసాగర్ హక్కు అని, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి నిజాంసాగర్‌కు సింగూరు నీటిని తెప్పించాల్సిన బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలపైన ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బాణాల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని అర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు కురవక ఉభయ జిల్లాలోని రైతాంగానికి పంటలు సాగు చేసుకోవడం కష్టమవుతుందన్నారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల రైతులకు సాగు నీరు అందించి రైతాంగాన్ని ఆదుకునే విధంగా జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రి కృషి చేసి, సింగూరు నీటిని నిజాంసాగర్‌కు విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా రైతులను మోసం చేస్తునే వస్తుందని ధ్వజమెత్తారు. వడగండ్ల భీభత్సంతో బాన్సువాడ డివిజన్‌లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం నేటికి అందజేయకపోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా విపత్తులు సంభవించినప్పుడు రైతాంగం నష్టపోకుండా కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్‌భీమా యోజన పథకంపై రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని అందుకు తెలంగాణ ప్రభుత్వమే బాధ్యత వహించాలని మండిపడ్డారు. కేంద్రం అందించిన 791 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ కూడా నేటికి రైతుల ఖాతాలోకి రాలేదని ఆయన ఆరోపించారు. తెలంగాణలో రెతాంగానికి న్యాయం చేయలేకపోతున్నారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల బతుకులు బాగుపడలే కానీ టీఆర్ఎస్ బడా నాయకుల బతుకులు మాత్రం బాగుపడ్డాయని ఆయన పరోక్ష అస్త్రాలను సంధించారు. రాబోయే 2019 లో రాష్ట్రంలో బీజేపీ అధికారమే లక్ష్యంగా ముందుకు దూసుకుపోతుందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్శపల్లి సాయిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సాయిలు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

'మహిళపై దాడి చేసిన ఎస్సైని సస్పెండ్ చేయాలి'

కామారెడ్డి రూరల్ : నిజాంసాగర్ మండలం కోమలంచ గ్రామానికి చెందిన బాలమణిపై దాడిచేసిన ఎస్సై అంతిరెడ్డిని సస్పెండ్‌చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏ కారణం లేకుండా అర్ధరాత్రి ఇంట్లోకి ప్రవేశించి నిద్రపోతున్న వారిపై కట్టెతో కొట్టారని, అంతేకాకుండా దుర్భాషలాడుతూ ఇంట్లో ఉన్న వస్తువులను చిందరవందర చేసి, పంటల పెట్టుబడి కోసం దాచుకున్న రూ.50 వేల డబ్బులు, మెడలోని బంగారాన్ని ఎస్సై తీసుకెళ్లాడని ఆయన ఆరోపించారు. ఈ మేరకు బుధవారం కామారెడ్డిలోని చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట సీ పీఎం పార్టీ ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాలతో కలిసి రాస్తారోకో, చేశారు. అనంతరం ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిద్దిరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మోతీరాంనాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు బాగయ్య, జీఎంపీఎస్ నాయకులు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి మొదటి ఎమ్మెల్యే మృతి



మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి (ఫైల్)

కామారెడ్డి : కామారెడ్డి నియోజకవర్గ మొదటి ఎమ్మెల్యేగా పనిచేసిన జీడిపల్లి విఠల్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని ఆయన కుమారుడి ఇంట్లో మృతిచెందారు. విఠల్‌రెడ్డి ఎన్నో ప్రజాసేవా కార్యక్రమాలను చేపట్టారు. హైదరాబాద్ విముక్తి కోసం 1947 ఆగస్టు 30 నుంచి 1948 సెప్టెంబర్ 27 వరకు జైలుకు వెళ్లారు. కేంద్ర ప్రభుత్వం 1972 ఆగస్టు 15న కాంస్య పతకంతో సత్కరించారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేశారు. అభివృద్ధి కమిటీ సభ్యుడిగా కొనసాగారు. ఓరియంటల్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేశారు. న్యాయవాదిగా విధులు నిర్వహించారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి కామారెడ్డి నియోజకవర్గంగా ఏర్పాటైన తర్వాత మొదటి ఎమ్మెల్యేగా గెలిచారు. విఠల్‌రెడ్డికి కామారెడ్డి ప్రాంతంలో మంచి పేరును సంపాదించారు. ఆయన మృతి విషయాన్ని తెలుసుకున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతదేహం హైదరాబాద్ నుంచి బుధవారం రాత్రి కామారెడ్డికి తీసుకువస్తున్నట్లు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జీడిపల్లి రాంచంద్రారెడ్డి తెలిపారు. ఇందిరాచౌక్‌లోని ఆయన స్వగృహంలో భౌతికకాయాన్ని ఉంచి శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కామారెడ్డి ప్రాంతం ఒక మంచి మేధావిని, నాయకున్ని కోల్పోయిందని బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

'భూమి లేని నిరుపేద ఎస్సీలందరికీ భూ పంపిణీ'



చిట్యాలలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న జేసీ

తాడ్వాయి: భూమి లేని నిరుపేద ఎస్సీలందరికి భూ పంపిణీ చేయడం కోసం ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని జేసీ సత్తయ్య తెలిపారు. తాడ్వాయి మండలం కన్కల్, చిట్యాల, సోమారం గ్రామాల్లో ఆయన భూపంపిణీ చేయడం కోసం భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మండలంలోని కన్కల్, నందివాడ, సోమారం, వంకాయపల్లి, చిట్యాల గ్రామాల్లో భూ పంపిణీ కార్యక్రమం చేసినట్లు ఆయన తెలిపారు. కన్కల్, చిట్యాల, సోమారం గ్రామాల్లో భూ పంపిణీకి అవసరమైన భూమిని పరిశీలించినట్లు తెలిపారు. ప్రభుత్వం గ్రామాల్లోని భూమిలేని నిరుపేదలైన ఎస్సీలకు ఒక్కొక్కరికి మూడు ఎకరాల భూమిని పంపిణీ చేసి వారిని ఆదుకోవడానికి చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడీ అంజయ్య, బీసీ వెల్ఫేర్ అధికారి దేవిదాస్, తహసీల్దార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో పాత నేరస్తుడి అరెస్టు

నిజాంసాగర్: జిల్లాలోని నిజాంసాగర్, బాన్సువాడ, గాంధారి, లింగంపేట పోలీస్‌స్టేషన్‌ల్లో దొంగతనం కేసుల్లో నమోదైన పాత నేరస్తుడు తాజాగా ఈ నెల 31వ తేదీన తుంకిపల్లి తండాలో పట్టపగలు దోపిడి చేసిన కుర్మ రాజశేఖర్ అలియాస్ రాజును బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. కొమలంచ గ్రామానికి చెందిన కుర్మ రాజశేఖర్ అలియాస్ రాజు తుంకిపల్లి తండా వాసి అయిన గోపిసింగ్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో చొరబడి ఈ నెల 31వ తేదీన రెండున్నర తులాల బంగారం, రూ. 35 వేలు అపహరించుకుపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిజాంసాగర్ పోలీసులు విచారణలో కోమలంచ గ్రామానికి చెందిన కుర్మ రాజశేఖర్ దోపిడికి పాల్పడ్డాడని పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. రాజశేఖర్‌పై గతంలో నిజాంసాగర్, బాన్సువాడ, గాంధారి, లింగంపేట పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదై కోర్టులో విచారణ జరుగుతుంది. మీడియాలో వచ్చిన కథనాలపై స్పందించి బాన్సువాడ సీఐ శ్రీనివాస్ రావు గ్రామాన్ని సందర్శించి వివరాలను సేకరించారు. అసలు నిందితుడైన రాజశేఖర్ తల్లి బాలమణిని ఎవరు అదుపులోకి తీసుకోలేదని, పది రోజుల కిందటే భార్య భర్తలు ఘర్షణ పడి భార్యకు గాయాలయ్యాయని తెలిపారు. దొంగతనాలకు పాల్పడుతూ జులాయిగా తిరిగే రాజశేఖర్‌కు తల్లి ప్రోత్సహిస్తు ఉందేదని తెలిపారు. కొడుకును రక్షించుకు నేందుకు వేసిన పథకమేనని సీఐ అన్నారు.

ప్రాజెక్టుల సమాచారం

	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.50	90.31	9.656	0	50
నిజాంసాగర్	1,405.00	1,380.30	17.5	1.352	0	0

బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.30,000
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ.29,600
వెండి	10 గ్రాములకు	రూ. 420

సినిమా గైడ్ కామారెడ్డి



ప్రియా70 ఎంఎం	నిన్నుకోరి
ప్రియా 35 ఎంఎం	ఫిదా
శాంతి	బాహుబలి 2
దర్శన్	గౌతమ్‌నంద

రిజర్వాయర్ అలుగు భూముల పరిశీలన

సదాశివనగర్ రూరల్: మండలంలోని భూంపల్లి చెరువును ప్రాణహిత చేవేళ్ల రిజర్వాయర్ కోసం పనులను నిర్వహిస్తున్నందున అలుగు నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతుల భూములను జేసీ సత్తయ్య, ఆర్డీవో శ్రీను పరిశీలించారు. అలుగు నిర్మాణం కోసం 31 ఎకరాల 31గుంటల భూమి అవసరం ఉన్నందున అట్టి భూమిని జేసీ సత్తయ్య పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎకరం భూమి ధర ఎంత ఉంది, రైతుల యొక్క అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. ప్రాణహిత చేవేళ్ల రిజర్వయర్ పనులు జరిగితే సదాశివనగర్ మండలం సశ్యశామలంగా ఏర్పడుతుందన్నారు. ఇందుకు రైతులు సహకరించాలన్నారు. తహసీల్దార్ అమీన్ సింగ్, ఆర్ఐ సుదీర, వీఆర్వో బల్‌రాం పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

లక్ష పుష్పార్చనలో భక్తులు పాల్గొనాలి




ప్రభురామచంద్రం,
ఆలయ ఈవో, చుక్కాపూర్

ఆంధ్రజ్యోతి: శ్రావణమాసం సందర్భంగా ఎలాంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు?
ఈవో: ప్రతీ రోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఈ నెల 11న కుంకుమార్చనలు, 12న లక్ష పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహిస్తాం.
ఆంధ్రజ్యోతి: భక్తుల సౌకర్యార్థం ఎన్ని గదులు ఉన్నాయి, ఒక్క గదికి ఎంత అద్దె వసూళ్లు చేస్తున్నారు?
ఈవో: భక్తుల సౌకర్యా ర్థం కోసం 19 గదులు ఉన్నాయి. చిన్న గది అద్దె రూ.200లు, పెద్ద గది అద్దె రూ.300లు ఉంది.
ఆంధ్రజ్యోతి: స్వామి వారి హుండీ ఎన్ని రోజులకోకసారి లెక్కిస్తారు?
ఈవో: భక్తుల తాకిడిని బట్టి స్వామి వారి హుండీని వారం, 20 రోజుల్లో లెక్కిస్తాం.

-మాచారెడ్డి

జాడ లేని వాన!

● ఆశించిన స్థాయిలో కురవని వర్షాలు ● ఆందోళనలో అన్నదాతలు
● వేసిన పంటలు ఎండుతున్న వైనం



మాచారెడ్డి: కురవని వర్షాలు.. అడుగంటిన భూగర్భజలాలు.. వెరసి జిల్లా రైతాంగం కళ్లల్లో నీళ్లు తెప్పిస్తున్నాయి. ఈ యేడు వర్షాకాలం మొదలైనప్పటీ నుంచి ఒక్క భారీ వర్షం కూడా కురవకపోవడంతో వరుణుడిపై ఆశతో వేసిన పొలాలు నెర్రెలు బారి పంటలు ఎండిపోతున్నాయి. నీళ్లు లేక బీళ్లు ఎడారిగా మారుతున్నాయి. ఈ క్రమంలో వర్షాలమీద ఆశతో పంటలు వేసిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వేసిన పంటలను కాపాడుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వర్షాలు లేక రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఎప్పుడెప్పుడు వర్షాలు కు రుస్తాయోనని మేఘాల వైపు రైతన్నలు ఎదురు చూస్తున్నారు. మండలంలో ఆయా గ్రామాల్లో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. వర్షాలు వీస్తిరంగా కురవకపోవడంతో కొద్దేగొప్పొ బోరు బావుల వద్ద వరి నాట్లు వేశారు. వర్షాధార పంటలైన మొక్కజొన్న, పప్పుధాన్యాలు పంటలు సైతం ఎండిపోతున్నాయి. వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తే వర్షాలు లేక పంట ఎండిపోతుండడంతో దిక్కు తోచని స్థితిలో రైతులు కొట్టుమిట్లాడుతున్నారు. గత ఏడాది కంటే ముందుగానే జూన్ మొదటి వారంలో వర్షాలు కురవడంతో రైతులు సంతోషంతో పంటలను సాగు చేశారు. ఒక్కసారిగా వర్షాలు కురవకపోవడంతో వేసిన పంటలు చేతికి అందుతాయోలేదోనని అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. మండలంలో 3,918 ఎరకరాల్లో వరి పంటలను, 2,851 ఎకరాల్లో మొక్కజొన్న పంటను, 584 ఎకరాల్లో పప్పుధాన్యాల పంటలను ఇప్పటి వరకు మొత్తం 8130 ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేశారు. మరి జిల్లా రైతాంగంపై వరుణుడు ఎప్పుడు కరుణ చూపిస్తాడో వేచి చూడాల్సిందే..!

'వీఆర్వోలపై క్రిమినల్ కేసులు ఎత్తివేయాలి'



కలెక్టర్‌కు వినతిప్రతం అందజేస్తున్న దృశ్యం

కామారెడ్డి రూరల్ : కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో కొంత మంది లబ్ధిదారులు తప్పుదోవ పట్టించడంతో ఇద్దరు వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులపై పెట్టిన క్రిమినల్ కేసులను ఎత్తివేయాలని తెలంగాణ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం నాయకులు బుధవారం కలెక్టర్ సత్యనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరాలే సుధాకర్‌రావు మాట్లాడుతూ. లింగంపేట మండలంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో కొంత మంది లబ్ధిదారులు షెట్పల్లి, షట్పల్లి సంగారెడ్డి వీఆర్వోలు సునీత, సత్యనారాయణ, ధర్మయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి కిషన్‌రావులను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. పని ఒత్తిడితో విచారణ సరిగా చేయలేకపోవడంతో వీరిపై గతంలో శాఖాపరమైన చర్యలు తీసుకున్నారన్నారు. ఇటీవల పోలీసులు చార్జిషీట్ నమోదు చేసి క్రిమినల్ కేసులు పెట్టారని ఆరోపించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, చెన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి డీపీఆర్వోగా పద్మ

కామారెడ్డి: కామారెడ్డి జిల్లా పౌరసంబంధాల అధికారిగా పద్మ బుధవారం బాధ్యతలను చేపట్టారు. గతంలో డీఎల్ పీ ఆర్వోగా విధులు నిర్వహించారు. మంగళవారం ఏపీఆర్వోగా వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టగా డీపీఆర్వోగా పద్మ బుధవారం బాధ్యతలను చేపట్టి అనంతరం ఆమె కలెక్టర్‌ను కలిశారు.

'చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి'

రాజంపేట: మండల కేంద్రంలో బుధవారం బీసీ సంఘ సమావేశంలో జిల్లా బీసీ సంఘ అధ్యక్షుడు డాక్టర్ సిద్దిరాములు మాట్లాడుతూ ఈ నెల 6,7,8 తేదిల్లో జరగబోయే బీసీ సంఘ సమావేశాలకు మండలంలోని బీసీ సంఘ సభ్యులు ప్రతీ ఒక్కరు హాజరు కావాలని కోరారు. బీసీ సంఘానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, అలాగే మహిళలకు ప్రత్యేక కోట కేటాయించాలని, బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

రోడ్డుకు మరమ్మతులు చేసేదెప్పుడో?

మండలంలోని మాచారెడ్డి చౌరస్తా సమీపంలో బీటీ రోడ్డు పూర్తిగా గుంతలయంగా మారింది. దీంతో ప్రయాణికులు తీ వ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళ్లలో గుంతలో ప్రయాణికులు పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్ప ందించి గుంతలమయమైన రోడ్డుకు మ రమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

-మాచారెడ్డి



గుంతలమయంగా మారిన బీటీ రోడ్డు

సమాఖ్య కార్యాలయంలో సీఏ, వీవోఏల సమీక్షా సమావేశం

భిక్కనూరు: మండలకేంద్రంలోని ఐకేపీ సమాఖ్య కార్యాలయంలో బుధవారం సీఏ, వీవోఏల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభయ హస్తం, స్కాలర్‌షిప్, స్త్రీనిధి-డైరీ, బ్యాంకు లీకేంజీ, ఓడీ, ఎన్‌పీఏ, డీసీవోకు ఆడిట్ రిటర్న్స్, హరితహారం, ఈజీఎస్ సర్వే, జాబుకార్డు, అకౌంట్స్ అనుసంధానం ఇతరత్ర అంశాలపై ఏఈఎం రాజయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి మేనేజర్ మొహిజ్ పాల్గొని స్త్రీనిధి సమృద్ధి పో దుపులు, ఎ న్‌పీఏ, స్త్రీనిధి అప్పులు ఇవ్వడంపై సీఏ, వీవోఏలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎంజీ రాంచంద్రాగౌడ్, సీసీలు వెంకటేశం, జయశ్రీ, సంతోష్, వెంకట్‌గౌడ్, మాధురి, మంజుల, వీవోఏలు పాల్గొన్నారు.

సిద్ధరామేశ్వర ఆలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు

భిక్కనూరు: మండలకేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాస ప్రత్యేక పూజల్లో భాగంగా బుధవారం స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకోని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు.

'ర్యాగింగ్.. వ్యక్తి స్వేచ్ఛకు భంగం'

కామారెడ్డి: పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలలో సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్‌కు పాల్పడితే వారిస్వేచ్ఛకు భంగం కలిగించడమేనని ర్యాగింగ్ చట్టరిత్యా నేరమని దేవునిపల్లి ఎస్సై సంతోష్ అన్నారు. ఆయన బుధవారం కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ శే ఖ్ సలామ్, అధ్యాపకుడు దామోదర్‌రెడ్డి, దుర్గయ్య, సంతోశ్, ఇశ్రత్, అలీమ్, ప్రసాద్, దర్‌సింగ్, సుజాత, లక్ష్మి, జాన్‌లతో పాటు అధ్యాపకులు ఉన్నారు.

పోతారంలో పుస్తేమట్టెల వితరణ

మాచారెడ్డి: మండలంలోని పోతారం గ్రామంలో మున్నూర్ కాపు సంఘం ఆధ్వర్యంలో పుస్తెమట్టేలను వితరణ చేశారు. గ్రామానికి చెందిన ఇప్పు రాజయ్య లక్ష్మి దంపతుల కుమార్తె వివాహనికి మున్నూర్ కాపు సంఘం రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో అరుణ్‌కుమార్ పుస్తెమట్టేలను అందజేశారు. మండల అధ్యక్షుడు ఉప్పు మల్లయ్య, కోశాధికారి తోట సాయిలు, సర్పంచ్ పైడాకుల లక్ష్మిరాజయ్య, నాయకులు రాములు, రవి పాల్గొన్నారు.

'ఆధార్ లింక్ తప్పనిసరి చేయించాలి'



మాట్లాడుతున్న ఎంపీడీవో

దోమకొండ: ప్రతీ ఒక్కరు బ్యాంకు అకౌంట్‌కి ఆధార్ అనుసంధానం చేయించాలని ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో నిర్వహించిన సీఏల సమావేశంలో సీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల వారికి, ఉపాధి కూలీలకు, పెన్షనర్లకు అందరితో అకౌంట్ తీయించాలన్నారు. ఇదివరకే ఉన్న వారి అకౌంట్‌కి ఆధార్ లింకు చేయించాలన్నారు. ఏపీవో అన్నపూర్ణ, పంచాయితీ సెక్రెటరీలు, సీఏలు పాల్గొన్నారు.

'హరితహారాన్ని విజయవంతం చేయాలి'

తాడ్వాయి: మండలంలో హరితహారాన్ని విజయవంతం చేయాలని ఎంపీ డీవో లక్ష్మి తెలిపారు. తాడ్వాయిలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల బ్యాంకు అకౌంట్లు ఆధార్‌తో అనుసందానం చేయాలన్నారు. ఎవరికైన బ్యాంకు అకౌంట్ లేనట్లయితే వెంటనే అకౌంట్‌లు తీయించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏపీవో శ్రీనివాస్, ఏపీఎం రాజేందర్, టీఏలు పాల్గొన్నారు.

'తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం'

మాచారెడ్డి: బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని పాల్వంచ గ్రామంలో అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు ఇంటింటికీ తిరుగుతూ బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సర్పంచ్ జంగం మమత, ఏఎన్‌ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

రంగనాథ వాచస్పతి ముగిసిన అంత్యక్రియలు

కామారెడ్డి: జాతీయ సాహిత్య పరిషత్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రముఖ కవి, అవదాని డాక్టర్ అవదానం రంగనాథ వాచస్పతి (68) మంగళవారం మృతి చెందగా బుధవారం ఆయన అంత్యక్రియలను కామారెడ్డిలో నిర్వహించారు. కడప జిల్లాకు చెందిన ఆయన 1973లో కామారెడ్డి సాయం ప్రాచ్య కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా నియమిత్తులయ్యారు. కామారెడ్డి విద్యానగర్ కా లనీలోని స్థిరపడ్డారు. ఉస్మాయాని, తెలంగాణ యూనివర్సీటిల్లో తెలుగు విభాగం విద్యార్థులు అనేక మంది వాచస్పతి సారథ్యంలో డాక్టర్‌ను పొందారు. వీరు ఎన్నో ప్రముఖ రచనలు చేశారు. కవులు, కవితాభిమానులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఎల్లారెడ్డి
5
కామారెడ్డి । గురువారం 3 ఆగస్టు 2017
ఎల్లారెడ్డి । లింగంపేట్ । గాంధారి । నాగిరెడ్డిపేట

పీఆర్టీయూ నాయకులకు సన్మానం

గాంధారి: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బుధవారం నూతనంగా ఎన్నికైన పీఆర్టీయూ నాయకులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా స హేందర్‌నాథ్, జిల్లా అర్గనైజింగ్ సెక్రెటరీగా వెంకట్‌లను సన్మానించారు. ఇది వరకు పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా ఉన్న మణిక్యంను ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగాధర్, భో జన్న, జనార్దన్, లక్ష్మారెడ్డి, శ్రీకాంత్, పద్మ, ప్రవీణ, సునంద, రజిత, మౌనిక, విష్ణు, గంగనర్సయ్య, సాయిలు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలకు కృషి



ముజాఫర్‌బేగ్, కార్యదర్శి, కృష్ణాజివాడి

ఆంధ్రజ్యోతి: గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు కృషి చేస్తున్నారా?

కార్యదర్శి: గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలకు కృషి చేస్తున్నాం. కృష్ణాజివాడి, కన్కల్, కరడ్‌పల్లి, బ్రహ్మ జివాడి గ్రామాల్లో వంద శాతం మరుగు దొడ్ల నిర్మాణాలకు ప్రత్యేక కృషి చేస్తున్నాం. ఇప్పటికే కన్కల్‌లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేశాం. కృష్ణా జివాడిలో నిర్మాణాలు వేగవంతంగా సాగుతున్నాయి.

ఆంధ్రజ్యోతి: గ్రామాల్లో పారిశుధ్య లోపం నివారణకు చర్యలు తీసుకుంటున్నారా?

కార్యదర్శి: గ్రామాల్లో పారిశుధ్య లోపం నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. గ్రామాల్లోని మురికి కాలువల్లో ఉన్న చెత్త చెదారాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మీకు ఎన్ని గ్రామస్థులు ఇన్‌చార్జీ బాధ్యతలు ఉన్నాయి?

కార్యదర్శి: ఎనిమిది గ్రామాలు ఇన్‌చార్జీగా ఉన్నాయి. ఎనిమిది గ్రామాలకు బాధ్యతగా వ్యవహరిస్తున్నారు. దేమికలాన్, కన్కల్, కరడ్‌పల్లి, దేవాయిపల్లి, బ్రహ్మాజివాడి, చందాపూర్, సంగోజివాడి, కలోజివాడి గ్రామాలు ఇన్‌చార్జీలుగా ఉన్నాయి.


ఆంధ్రజ్యోతి: దేవాయిపల్లి, బ్రహ్మాజివాడిలో గ్రామ పంచాయతీ భవనాలకు మరమ్మతులు సాగుతున్నాయా?

కార్యదర్శి: దేవాయిపల్లి, బ్రహ్మాజివాడి, తాడ్వాయి గ్రామ పంచాయతీ భవనాలకు మరమ్మత్తు పనులు పూర్తి అయ్యాయి.

-తాడ్వాయి

లెన్స్ స్టోరీ

చిరు జల్లులకే చిత్తడవుతున్న బీసీ కాలనీ రోడ్లు



బురదమయంగా మారిన రోడ్డు..

మండల కేంద్రంలోని బీసీ కాలనీ రోడ్లు చిరు జల్లులకు చిత్తడవుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కాలనీలో సుమారు 45 కుటుంబాల ప్రజలు జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బురదమయమైన రోడ్లకు మరమ్మ తులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. -తాడ్వాయి

బీటలువారుతున్న ప్రభుత్వ పాఠశాలలు


జర దేఖో!!



బీటలు వారిన పాఠశాల భవనం గోడలు

తాడ్వాయి: ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ పాఠశాల భవనాలను నిర్మిస్తున్న అనతి కాలంలోనే పాఠశాల భవనాలకు బీటలు వారుతున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించిన ప్రయోజనం లేకుండా పోతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ నిరుపేద ప్రజల కోసం పక్కాగా పాఠశాలలకు భవనాలు నిర్మించి విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంచి నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ పాఠశాల భవనాలను నిర్మిస్తుంది. భవనాల నిర్మాణంతో విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని అధికారులు భావించి అదనపు గదుల నిర్మాణాలకు లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. భవనాలను నాణ్యతగా, పక్కాగా నిర్మించాలని ప్రభుత్వం నిర్దేశిస్తుంది. కానీ అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల కక్కుర్తి కారణంగా నిర్మించిన అనతికాలంలోనే భవనాల గోడలకు బీటలు ఏర్పడుతున్నాయి. నాసిరకంగా తలుపులు, కిటికీలు బిగించడంతో తలుపులు, కిటికీలు అప్పుడే విరిగిపోతున్నాయి. మండలంలోని నందివాడ ఉన్నత పాఠశాలకు గత నాలుగు సంవత్సరాల క్రితం రూ. 31.31 లక్షలు నిధులు వెచ్చించి భవన నిర్మాణం చేపట్టారు. ఈ నిధులతో ఆరు గదులను నిర్మించారు. నిర్మించిన సమయంలో సదరు కాంట్రాక్టర్ నాణ్యత ప్రమా ణాలు పాటించకపోవడంతో భవనానికి ఇప్పుడే బీటలు వారుతున్నాయని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఏర్పాటైన ఉన్నత పాఠశాలకు అదనపు గదుల కోసం అధికారులకు మొర పెట్టుకుంటే రూ. 31.31 లక్షల నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులతో మంచి గదులు ఏ ర్పాటువుతాయని,అనుకుంటే అనతికాలంలోనే గదులు శిథిలమయ్యే ప్రమాదం ఏర్పడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ గదికి నాలుగు, ఐదు చోట్ల గోడలకు బీటలు ఏర్పడుతున్నాయన్నారు. ఇది ఎంత కాలం మన్నికగా ఉంటుందో అనుమానమేనని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ సమయంలో అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతోనే భవనాలు శిథిల దశకు చేరుకుంటున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. ఎర్రాపహాడ్‌లో నిర్మించిన బాలికల ఉన్నత పాఠశాల భవనం ఏడళ్లకే శిథిల దశకు చేరుకుంది. కాలోజివాడిలోని ప్రాథమికోన్నత పాఠశాలకు నిర్మించిన అదనపు గది ఏడేళ్లకే ప్రమాద స్థితిలో పడిపోయింది. ఇలా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలకు నిర్మిసున్న భవనాలు తక్కువ సమయంలోనే చెడిపోతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

‘2019ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో అధికారం కాంగ్రెస్‌దే’



లింగంపేటలో మాట్లాడుతున్న నల్లమడుగు సురేందర్

లింగంపేట : 2019 ఎన్నికల్లో రాష్ట్రంలోను, కేంద్రంలోను కాంగ్రెస్‌పార్టీ అధికారాన్ని కైవసం చేసుకుంటుందని నల్లమడుగు సురేందర్ అన్నారు. బుధవారం లింగంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై గ్రామాల్లో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని వచ్చే ఎన్నికల్లో అధికారం కాంగ్రెస్ పార్టీదేనని ఆయన తెలిపారు. ఈసందర్భంగా లింగంపేట మండల కాంగ్రెస్‌పార్టీ కన్వీనర్‌గా గుర్రం కిష్టయ్యను నియమిం చినట్లు ఆయన తెలిపారు. గతంలో పార్టీ అధ్యక్షుడిగా పని చేసిన శంకర్‌గౌడ్ అనారోగ్యం కారణంగా అధ్యక్ష ప దవికి రాజినామా చేయడంతో ఆయన స్థానంలో ముంబాజీపేట సర్పంచ్ గుర్రం కిషయ్యను కన్వీనర్‌గా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖదీర్, జిల్లా కార్యదర్శి నరహరి, పీఏసీసీ డైరెక్టర్ అబ్దుల్ నయీం, నాయకులు జమీల్, పాషా, సత్యనారాయణ, నర్సిం లు, మల్లయ్య, సాయికుమార్, రాజు, యూసూఫ్ ప్ర వీణ్‌లతో పాటు నాయకులు పాల్గొన్నారు.

‘పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం’



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి

నాగిరెడ్డిపేట్: అన్ని వర్గాల పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన 22 మంది కల్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలను అదుకోవడమే కేసీఆర్ లక్ష్యమన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఎన్నికల్లో హామీలు ఇవ్వని పథకాలను సైతం కేసీఆర్ ప్రవేశ పెడుతూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉశమ్మ సంజీవులు, జడ్పీటీసీ కాశీనారాయణ, వైస్ ఎంపీపీ మధుకర్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకట్ రాంరెడ్డి, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రాంచంద్రా రెడ్డి, పోచారం సర్పంచ్ గోపాల్‌గౌడ్, సర్పంచ్‌లు రాజమణి, విఠల్‌రెడ్డి, ఎంపీడీవో రమేష్‌నాయుడు, తహసీల్దార్ మంత్రునాయక్, ఆర్‌ఐ నావజ్,వివిధ గ్రామాల ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

5నుంచి రాష్ట్ర స్థాయి టెన్నికాయిన్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



టెన్నికాయిన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గాంధారి: మండల పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు టెన్నికాయిస్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ సాయిలు తెలిపారు. ఈ నెల 5 నుంచి నిజామాబాద్ జిల్లా బాల్గొండ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో మూడో రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అండర్ -16 అంతర్ జిల్లాల టెన్నికాయిస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు గాంధారి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. టెన్ని కాయిస్‌కు ఎంపికైన విద్యార్థులకు గంగాధర్ అభినందించారు.

56 మందికి కంటి వైద్య పరీక్షలు

లింగంపేట: మండల కేంద్రంలో బుధవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేషస్పందన లభించింది. 56 మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా వారిలో 14మందికి మోతిబందు ఉ న్నట్లు గుర్తించి బోధన్ లయన్స్‌కంటి ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు వైద్యుడు హరికిషన్ తెలిపారు. 21మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించి వారికి కంటి అద్దాల కోసం రిఫర్ చేసినట్లు ఆయన తెలియజేశారు.

ఆర్డీవోకు రాఖీలు కట్టిన జనహిత ఏకోపాధ్యాయ సభ్యులు

ఎల్లారెడ్డి టౌన్ : ఎల్లారెడ్డి ఆర్డీవో దేవేందర్‌రెడ్డికి బుధవారం జనహిత ఏకోపాధ్యాయ సభ్యులు రాఖీలు కట్టి మెమోంటోను అందజేశారు. జనహిత పాఠశాలల తరుపున ఆర్డీవోకురాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత ఏకోపాధ్యాయ సభ్యులు పాల్గొన్నారు.

‘మత్తు’లో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

ఎల్లారెడ్డి టౌన్ : విద్యార్థులు, యువత డ్రగ్స్ మహమ్మారికి బానిసగా మారి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎల్లారెడ్డి సీఐ సుధాకర్ తెలిపారు. బుధవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు అంటీ డ్రగ్స్‌పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మత్తు పదార్థాలను సమాజం నుంచి పూర్తిగా బహిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లోక మధుకర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసాయిపేట్‌లో యువతి ఆత్మహత్య

మాచారెడ్డి: మండలంలోని ఇసాయిపేట గ్రామంలో ఓ యువతి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం..గ్రామానికి చెందిన ఆకు రవలి (20) బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో దులానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దులానికి వేలాడు తుండడంతో చుట్టూ పక్కల వారు చూసి పోలీసులకు సమాచారం అందించ డంతో ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఇదే గ్రామానికి చెందిన నర్సింలు నా బిడ్డ ఆత్మహత్యకు కారణమంటూ మృతురాలి తల్లి సుగుణ ఫిర్యాదుతో మేదరి నర్సింలు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలి పారు.

ఆర్ఎంపీ, పీఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో హరితహారం

మాచారెడ్డి: మండలం ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్పుగొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కో-ఆప్షన్ మెంబర్ ముస్తాక్ హుస్సేన్ ఆర్ఎంపీ, పీఎంపీ మండల అధ్యక్షుడు దేవయ్యకు జ్ఞాపికను అందజేశారు. జి ల్లా కో-ఆప్షన్ మె ంబర్, ఆర్ఎంపీ, పీఎంపీ ప్రతినిధులు శంకర్, నర్సింలు, కి షోర్‌కుమార్, సిద్ధిరాములు, శ్రీనివాస్‌చారీ, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

4న పాఠశాల విద్యాసంచాలకుల కార్యాలయం ముట్టడి

కామారెడ్డి రూరల్ : రాష్ట్ర విద్యాశాఖకు కేంద్ర కార్యాలయంగా ఉండి ఆయా జిల్లాల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరిస్తూ సూచనలు చేయడమే గాకుండా డీఈవోల అవినీతి అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన (సీడీఎస్ఈ) పాఠశాల విద్యా సంచాలకుల కార్యాలయం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తూ ఈ నెల 4న కార్యాలయం ముట్టడి నిర్వహిస్తున్నట్లు డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేవులా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్‌లో డీఈవోగా పనిచేసి ప్రస్తుతం ఆదిలాబాద్ డీఈవోగా పనిచేస్తున్న లింగయ్య ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించి అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈయనపై డీటీఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ ఫిర్యాదు మేరకు వరంగర్ ఆర్జేడీ విచారణ జరిపి లింగయ్య అవినీతి, అక్రమాలను నిర్ధారించారన్నారు. డీఈవో లింగయ్యపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యా సంచాలకుల కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల శాఖల బాధ్యులు, జిల్లా బాధ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?

సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



ప్రతి వంద మందిలో..


ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..




మేని ఛాయ (స్కిన్ కలర్)

తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70



కంప్యూటర్

సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93




జాతీయత

ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1



లైంగికత

మహిళలు - 52
పురుషులు - 48



విద్య

కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99




హెచ్ఐవీ

(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99

ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కొరత ఉండేవాళ్లు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరక్కపోయేవాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1



స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)




అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14




విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



నవ్వుల్ నవ్వుల్

వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!!



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ▸ ....
2. లఆస్యం ▸ ....
3. మాదంప్ర ▸ ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000




జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

రంగులు వేయండి



బొమ్మ గీయండి



పదాలు కనుక్కోండి


M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

గొర్రెల కొనుగోళ్లలో
అధికారులు, దళారులదే హవా..

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

నిజామాబాద్ జిల్లాలో గొర్ల, కుర్మలకు గొర్రెల పంపిణీ పథకం ఇష్టారాజ్యంగా కొనసాగుతోంది. అధికారులు, దళారులు ఆడిందే ఆటగా మారుతోంది. రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చుకునేందుకు పెద్ద ఎత్తున గొర్రెలను కొనుగోలు చేస్తున్నా లబ్ధిదారులు మాత్రం వాటిని ఒక్కరే ఉంచుకోవడం లేదు. వాటిని కాసే వారు లేక తన దగ్గరి వారికి కొన్ని ఇస్తున్నారు. మిగతా వాటిని వారు ఉంచుకుంటున్నారు. వారికి రాగానే మళ్లీ తీసుకునే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొనుగోలుకు వెళ్లే అధికారులు దళారులతో కలిసి కొన్నిసార్లు కమీషన్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పథకం చెల్లింపుల్లో పారదర్శకత ఉండేందుకు థర్డ్‌పార్టీని కూడా కలెక్టర్ నియమించారు. ఆ నివేదిక ఆధారంగా పాలనపరమైన కారణాల పేరుతో ప్రభుత్వానికి పశుసంవర్ధక శాఖ జేడీని సరెండర్ చేశారు. ఆయనపై మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నిజామాబాద్ జిల్లాలో ఏ గ్రేడ్ కింద ఈ సంవత్సరం 9,631 యూనిట్లకు గొర్రెలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం జిల్లాలో గొర్రెలను పంపిణీ చేసేందుకు కొనుగోలు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లాను ఎంపిక చేసింది. ఆ జిల్లాలోని 12 మండలాల్లో గొర్రెలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఆరు నెలల నుంచి 36 నెలల్లోపు ఉన్న గొర్రెలను కొనుగోలు చేయాలని పేర్కొంది. ఈ గొర్రెలు కనీసం 25 కిలోలు ఉండే విధంగా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. మగ గొర్రె మాత్రం 30 కిలోలు ఉండాలని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 5,600 మంది లబ్ధిదారులు తమ వాటా ధనాన్ని డీడీల రూపంలో పశుసంవర్ధక శాఖకు అందించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2,468 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశారు. ఈ గొర్రెలకు సరాసరి ఆడగొర్రెకు 5200 రూపాయలు, మగ గొర్రెకు 7వేల రూపాయల సగటున వెచ్చించాలని నిబంధనల్లో పేర్కొన్నారు. కానీ కొనుగోళ్లలో మాత్రం ఈ నిబంధనలు పాటించడం లేదు. గొర్రెలు దొరికిన విధంగానే వారు కొనుగోలు చేస్తున్నారు. తమకు కేటాయించిన మండలాల్లో వెళ్లి బేరం చేస్తున్నారు. ఆ గొర్రెలను ఖరీదు చేసి జిల్లాకు పంపిస్తున్నారు. ఈ గొర్రెల్లో కొన్ని నిర్ణయించిన ప్రమాణంలో లేవని లబ్ధిదారులు వాపోతున్నారు. జిల్లాలోని 27 మండలాల్లోని మొదట ఒక్కొక్క మండలంలోని మూడు గ్రామాల్లో ఈ గొర్రెలను పంపిణీ చేస్తున్నారు. ఆ పిదప మరికొన్ని గ్రామాల్లో పంపిణీ చేయడానికి సిద్ధమవుతున్నారు. జిల్లాకు తీసుకువస్తున్న ఈ గొర్రెల్లో పొట్టేళ్లు కొన్ని వయస్సు తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా దొరకకపోవడంతో చిన్నవాటిని సంవత్సరంలోపు ఉన్న వాటిని ఖరీదు చేసి తీసుకువస్తున్నారు. వీటితో పాటు అనంతపూర్‌లో ఒకేసారి భారీగా గొర్రెలు కొనుగోలు చేస్తుండటంతో మధ్యవర్తుల ప్రమేయం బాగా పెరిగింది. జిల్లాలో గొర్రెల అమ్మకాల్లో చేయితిరిగిన వారు కూడా అక్కడికి వెళ్లి ముందస్తుగానే కొనుగోలు చేస్తూ రేట్లు పెంచుతున్నట్లు సమాచారం. వారు చెప్పిన రేటుకే కొనే విధంగా మధ్యవర్తులు చూస్తున్నారు. తమకు సహకరించిన అధికారులకు ఎంతో కొంతో ముట్టచెపుతున్నట్లు తెలుస్తోంది. ఈ కొనుగోళ్లలో గొర్రెల పెంపకందారుల నాయకులు కూడా కొంతమంది సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతీ మండలం పరిధిలోని కొంతమంది ఈ కొనుగోళ్లలో ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతీ యూనిట్‌లో కాకుండా కొన్నింట్లో ఎంతో కొంత తమకు వచ్చే విధంగా చూసుకుంటున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని కూడా ఇంటలిజెన్స్ శాఖ అధికారులు కూడా ప్రభుత్వానికి నివేదించినట్లు తెలుస్తోంది. అనంతపూర్‌లో కొనుగోళ్లను పరిశీలించిన అధికారులు సైతం థర్డ్‌పార్టీని పంపించారు. కొనుగోలు వివరాలను సేకరించారు. కొనుగోలుకు వెళ్లే అధికారుల్లో కొంతమంది, అక్కడికి పరిశీలనకు వెళ్లిన గ్రామకార్యదర్శులు కొంతమంది ఈ మాముళ్ల వ్యవహారంలో మిలాకత్ అయినట్లు తెలుస్తోంది. వీటిని సరిగ్గా పర్యవేక్షించనందుకు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎల్లన్నను కలెక్టర్ ప్రభుత్వానికి సరెండర్ చేశారు. ఇంకా ఏ నిర్ణయాన్ని తీసుకోలేదు. గొర్రెలను గొల్ల, కుర్మల లబ్ధిదారులకు ఒక నిర్ణయానికి అనుగుణంగా పంపిణీ జరగడం లేదు. గ్రామంలో వంద మంది లబ్ధిదారులు ఉంటే వారిలో ఇద్దరికో ముగ్గురికో అందిస్తున్నారు. మిగతా వారికి దశల వారీగా అందిస్తామని అధికారులు చెబుతున్నారు. గ్రామంలోకి వచ్చిన గొర్రెలను తీసుకున్న లబ్ధిదారులు అన్ని ఒక్కరే దగ్గర ఉంచుకోవడం లేదు. తమ బంధువులకు కొన్నింటిని ఇస్తున్నారు. గ్రామాల్లో గొర్రెలు మేసేందుకు భూములు లేకపోవడం, కాసేందుకు మనుషులు దొరకకపోవడంతో వీటిని పక్కవారికి ఇస్తున్నారు. కొంతమంది మాత్రం మేసేందుకు భూములు ఉండటంతో తమవద్దనే ఉంచుకుంటున్నారు. గొర్రెలు నిర్ణీత ప్రమాణంలో రావడం లేదని ఎక్కువ మంది లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. పోతులను చిన్నవాటిని కొనడం వల్ల ఉపయోగం లేదని వారు అంటున్నారు. జిల్లా వ్యాప్తంగా 9 నెలల్లో ఈ గొర్రెలను మొదటి విడతలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు అందించనున్నారు. మొదట అనంతపూర్‌కు పశుసంవర్ధక శాఖ ఏడీ గానీ, పశువైద్యులు, ఎంపీడీవో, తహసీల్దార్లు వెళ్లేవారు. ప్రస్తుతం పని ఒత్తిడి వల్ల పశుసంవర్ధక శాఖ అధికారులతో పాటు పారావెటర్నరీ సిబ్బంది వెళ్తున్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల నుంచి మాత్రం ఎంపీడీవోలు, తహసీల్దార్లు ఎక్కువగా వెళ్లడం లేదు. వారి స్థానంలో ఆర్ఐలను కానీ, గ్రామస్థాయి కార్యదర్శులను కానీ పంపిస్తున్నారు. దీనివల్ల అక్కడ కొనుగోళ్లు ఇష్టారాజ్యంగా జరిగి ప్రతీ యూనిట్‌కు 10వేల వరకు మాముళ్లు ముడుతున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. ఇప్పటి వరకు జిల్లాకు వచ్చిన గొర్రెల యూనిట్లలోని కొన్నింటిని ప్రభుత్వం నియమించిన ప్రత్యేక బృందం అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. వీరి నివేదిక ఆధారంగా ప్రభుత్వం కూడా కొనుగోళ్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లబ్ధిదారులు మాత్రం తమకు నాణ్యమైన గొర్రెలను అందించాలని కోరుతున్నారు. గొల్ల, కుర్మల సహకార సంఘాల్లో 18 సంవత్సరాలు నిండిన వారికే అవకాశం ఇవ్వాలి. సంఘాల్లోని కొంత మంది నాయకులు 14 నుంచి 18లోపు ఉన్న వారిని కూడా కొన్నిచోట్ల వయస్సు ఎక్కువగా చూపెట్టి సభ్యులను చేసినట్లు తెలుస్తోంది. గొర్రెలు మంచివి రాకున్నా సహకార సంఘాల నేతలు, అధికారులు చెప్పే విషయాలను నమ్మి ఎవరూ నిలదీసేందుకు రావడం లేదు. ప్రభుత్వ సబ్సిడీ 75 శాతం ఉండటం వల్ల వచ్చిందే చాలు అన్న విధంగా వారు వ్యవహరిస్తున్నారు. కొన్నిచోట్ల లబ్ధిదారులను ప్రశ్నిస్తే ఎక్కడా తీసుకోవడం లేదని వారే ఎదురు ప్రశ్నిస్తున్నారు. అందరి సహకారంతోనే ఈ వ్యవహారం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.



నిబంధనలకు అనుగుణంగానే గొర్రెల పంపిణీ..

జిల్లాలో మాత్రం నిబంధనలకు అనుగుణంగా గొర్రెలను గొల్ల, కుర్మల లబ్ధిదారులకు అందిస్తున్నామని పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ బాలిక్ అహ్మద్ తెలిపారు. నాణ్యత పాటించకుండా కొనుగోలు చేసిన గొర్రెలు ఏమి లేవని ఆయన తెలిపారు. ఆరు నెలల నుంచి 36 నెలలోపు వయస్సు ఉన్న గొర్రెలను మాత్రమే కొనుగోలు చేస్తున్నామని ఆయన తెలిపారు. అవకతవకలకు అవకాశం లేకుండా కొనుగోలు చేస్తున్నామని ఆయన వివరించారు.

రుణం గోరంత.. నిబంధనలు కొండంత!

◆ ఐకేపీ ద్వారా సెల్‌ఫోన్, సైకిల్ రుణాల మాట ఉత్తదే ◆ సవాలక్ష షరతులతో అందకుండా పోతున్న రుణాలు

బోధన్‌టౌన్: ఇచ్చే రుణం గోరంత.. కానీ ఆ రుణం పొందాలంటే కొండంత నిబంధనలు విధించారు.. ఇంతకు ఏంటీ ఈ రుణాల గొడవ అనుకుంటున్నారా.? ఐకేపీ ఆధ్వర్యంలో డ్వాక్రా పొదుపు సంఘాల మహిళా సభ్యులకు స్మార్ట్‌ఫోన్లు, సైకిళ్లు, గేదెలు, కిరాణ దుకాణం నూతనంగా ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు ఇస్తామని ఊదరగొడుతున్న అధికారులు ఆచరణలో అమలు చేయడం లేదు. సీఏలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఈ అంశాలపై గ్రామాలలో విస్తృతప్రచారం చేయాలని అధికారులు చెబుతున్నా సీఏలు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఏ పథకం గురించి కూడా పొదుపు సంఘాల సభ్యులకు అవగాహన కల్పించిన పాపానపోవడం లేదు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి తమవంతు పాత్ర పోషించాల్సిన సీఏలు విధుల పట్ల పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం. ఈ పథకాలపై అధికారులు సమావేశాల్లో చెప్పిన మాటలు విని కాగితాలకే పరిమితం చేస్తున్నారు. పొదుపు సంఘసభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి లబ్ధిచేకూరే పథకాలపై క్లుప్తంగా వివరించాల్సిన సిబ్బంది బాధ్యతలను విస్మరించినట్లు వ్యవహరించడం కొసమెరుపు. ఇదిలా ఉండగా ఇచ్చే కొద్దిపాటి రుణానికి లేనిపోని నిబంధనలు విధించడంతో రుణాలు తీసుకునేందుకు సైతం పొదుపు సంఘాల సభ్యులు వెనుకడుగు వేస్తున్నారు. గ్రామంలో ఉన్న అన్ని సంఘాలు పూర్తిస్థాయిలో స్త్రీనిధి రుణాలు చెల్లిస్తేనే ఇచ్చే కొద్దిపాటి రుణాలను ఇస్తామని కచ్చితమైన నిబంధనలు విధిస్తుండటంతో మీ రుణాలకు దండం అంటూ పొదుపు సంఘాల సభ్యులు తప్పుకుంటున్నారు. ఇలా పథకాలు నీరుగారుతుంటే ఫలితమేంటో అధికారులే చెప్పాలి.

రెండువేల దరఖాస్తులు..

బోధన్ డివిజన్ పరిధిలో సెల్‌ఫోన్, సైకిళ్ల కొనుగోలు కోసం మొత్తం రెండు వేల మంది వరకు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. కాగా వీరిలో సగం మందికి మాత్రమే రుణాలు మంజూరయ్యాయని అధికారుల లెక్కలు చెబుతున్నాయి. కానీ అవి లబ్ధిదారులకు అందాయా లేదా అన్నది కూడా సందేహంగా మారుతోంది. జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ కొరవడంతో పథకాలపై అవగాహన లోపం ఏర్పడుతుందని చెప్పవచ్చు. సీఏలు విధులను మరిచి ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారన్న విమర్శలూ ఉన్నాయి. ఓ వైపు అధికారులు మరో వైపు సీఏల వైఖరితో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుండాపోతున్నాయి.

బోధన్‌లో నిల్..

బోధన్ పట్టణ పరిధిలో ఐకేపీ ఆధ్వర్యంలో రుణాలు అందించిన దాఖలాలు లేవు. ఒక్క సభ్యురాలికి సైతం రుణం అందించలేదని అధికారులు చెప్పడం విశేషం. అంటే ఈ లెక్క అధికారులు ఎంత బాధ్యతగా విధులు నిర్వర్తిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ పథకాలపై విస్తృతప్రచారం చేయడంలో అధికారులు, సిబ్బంది అలసత్వాన్ని ప్రదర్శిస్తు విఫలమవుతున్నారని చెప్పడానికే ఇదే నిదర్శనం.

కొనసాగుతున్న ఆత్మీయ సమ్మేళనాలు

● నిజామాబాద్ జిల్లాలోని టీఆర్ఎస్ క్యాడర్‌లో పెరుగుతున్న ఉత్సాహం ● కారెక్కుతున్న పలు పార్టీల నేతలు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

బీర్కూర్

ఆంధ్రజ్యోతి: బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల పరిధిలో ఎన్ని చెరువులు, కుంటలు,మత్తడులు ఉన్నాయి?

ఏఈ: రెండు మండలాల పరిధిలో 50 చెరువులు, కుంటలు, మత్తడులు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: మిషన్ కాకతీయ కింద మొదటి, రెండో, మూడో విడతల్లో ఎన్ని చెరువులు మంజూరు అయ్యాయి ?


ఏఈ: మొదటి విడత కింద 11 చెరువులు మంజూరు కాగా, 10 చెరువుల పనులు పూర్తయ్యాయి. రెండో విడతలో 22 చెరువులు మంజూరు కాగా, 10 చెరువుల పనులు పూర్తయ్యాయి. మూడో విడతలో 9 చెరువుల పనులకు 5.56కోట్ల నిధులు మంజూరు చేసింది.

ఆంధ్రజ్యోతి: మొదటి, రెండోవిడతలో చెరువుల పనుల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి ?

ఏఈ: అలాంటి ఆరోపణలు అవాస్తవం. ఎంతమేర పనులు చెరువుల్లో చేపట్టారో అంతమేర మాత్రమే ఎంబీ రికార్డులు చేశాం. అంతమేరకే బిల్లులు అందజేస్తున్నాం.

లెన్స్ స్టోరీ

ప్రయాణ ప్రాంగణమా? పార్కింగ్ అడ్డానా?



బస్టాండులో నిలిపిన వాహనాలు

నసురుల్లాబాద్ మండలంలోని అంకోల్ క్యాంపు వద్ద ప్రయాణికుల కోసం నిర్మించిన ప్రయాణ ప్రాంగణం వాహనాలకు పార్కింగ్ అడ్డాగా మారింది. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వాహనదారులు తమ వాహనాలను బస్టాండులో నిలిపి అక్కడి నుంచి బస్సుల్లో దూర ప్రాంతాలకు ప్రయాణమవుతున్నారు. దీని వల్ల బస్సుల కోసం వేచిచూసే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

(-బీర్కూర్)

ప్రభుత్వ ఆశయానికి తూట్లు

● ఎక్కడికక్కడే నిలిచిపోయిన మిషన్ కాకతీయ పనులు ● 3వ విడత మంజూరైన చెరువులకు గ్రహణం

జర దేఖో!!



బీర్కూర్ మండలంలోని చెరువుల పరిస్థితి ఇలా..

బీర్కూర్: పల్లెలను సస్యశ్యామలం చేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకానికి శ్రీకారం చుట్టింది. గ్రామాల్లో ఉండే చెరువులను పునరుద్ధరించేందుకు కోట్లాది రూపాయలను మంజూరు చేసి పనులను చేపట్టింది. అయితే పనులు మాత్రం క్షేత్రస్థాయిలో అడ్డగోలుగా కొనసాగాయి. మొదటి, రెండోవిడతలో మంజూరైన చెరువుల పనులే పూర్తికాలేదు. కానీ ప్రభుత్వం మూడోవిడత చెరువుల పనులు చేపట్టేందుకోసం గత కొన్ని రోజుల క్రితం నిధులను మంజూరు చేసింది. వర్షకాలం ప్రారంభం కావడంతో 3వ విడతలో మంజురైన చెరువుల పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. చెరువులో నీళ్లు ఉన్నాయనే కారణంతో సదరు కాంట్రాక్టర్లు పనులకు పుల్‌స్టాప్ పెట్టేశారు. దీంతో మూడో విడత చెరువుల పనులకు గ్రహణం పట్టినట్టయింది. బీర్కూర్- నస్రుల్లాబాద్ మండలాల పరిధిలో మొత్తం 50చెరువులు, కుంటలు, మత్తడులున్నాయి. మొదటి విడతలో 11చెరువులకు ప్రభుత్వం 6.32కోట్ల రూపాయలను మంజూరు చేసింది. అయితే ఇందులో 10చెరువులను పూర్తి చేసినట్లు అధికారులు తెలుపుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పనులు సదరు కాంట్రాక్టర్లు అడ్డగోలుగా చేపట్టారు. పనులు పూర్తిస్థాయిలో చేపట్టకుండానే బిల్లులు రాబట్టుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు ఆరోపణలున్నాయి. అదేవిధంగా రెండోవిడతలో 22చెరువులు మంజూరు కాగా, వీటికోసం రూ.14.38 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. ఇందులో 10 చెరువులు పూర్తిచేసి, మిగిలిన 12చెరువుల పనులను అలాగే వదిలి వేశారు. ఎందుకు వదిలివేశారని అధికారులను ప్రశ్నిస్తే వారి నుంచి సరైన సమాధానం రావడం లేదు. వీటి పరిస్థితి ఇలా ఉండగా, ఇక మూడోవిడతలో మరో 9చెరువులకు మంజూరు వచ్చింది. వీటి కోసం 5.56కోట్ల నిధులు మంజూరైనట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. వాస్తవంగా చెరువుల్లో పూడికతీత ముళ్ల పొదల తొలగింపు, కట్ట బలోపేతం, తూముల మరమ్మతులు, అలుగుల మరమ్మతులు, పంట కాల్వల నిర్మాణం, వరద కాల్వల పూడికతీత, శిఖం భూముల స్వాధీనం, ట్రెంచ్ కటింగ్, కట్టపై మొక్కలు నాటడం, పెంచడం, వంటి పనులను చేపట్టాల్సి ఉండగా, ఇప్పటివరకు చేపట్టిన పనుల్లో ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో పనులు చేపట్టకపోవడం గమనార్హం. ప్రభుత్వ ఉద్దేశ్యం నీరు గారిపోతుందని, రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం పల్లెలను సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ పథకం కాంట్రాక్టర్లకు వరంగా మారిందని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఉద్దేశ్యం విజయవంతమైతే పల్లెలన్నీ పచ్చటి పైర్లతో కళకళలాడుతాయని ఈ దిశగా ప్రభుత్వం పనులను సక్రమంగా చేపట్టేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

మండల విద్యాశాఖ అధికారిగా నాగేశ్వర్‌రావు నియామకం

బీర్కూర్: మొన్నటి వరకు మండల విద్యాశాఖాధికారిగా విధులు నిర్వహించిన గోపాల్‌రావు ఇటీవల పదవీవిరమణ పొందారు. ఇదిలా ఉండగా బాన్సువాడ ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వర్‌రావుకు జిల్లా ఉన్నతాధికారులు నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాలకు ఇన్‌చార్జి ఎంఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు పదవీ విరమణ ఎంఈవో గోపాల్‌రావు నాగేశ్వర్‌రావుకు బాధ్యతలను అప్పజెప్పారు. అనంతరం పీఆర్టీయూ తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు నాగేశ్వర్‌రావుకు పుష్పగుచ్చం అందించి, పూలమాలలువేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లాప్రధాన కార్యదర్శి రవీంధ్రనాథ్‌ఆర్య, కార్యదర్శి భాస్కర్, కొత్తపల్లి ప్రసాద్, పీఆర్టీయూ అధ్యక్షుడు నర్సింలు, శ్రీనివాస్, కార్యదర్శులు హన్మండ్లు, మధన్‌సింగ్, విఠల్, మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు

బాన్సువాడ టౌన్: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో బుధవారం భక్తులు అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పురుషోత్తమ శర్మ, పాండురంగశర్మ స్వామి వారికి సుప్రభాత సేవ, అభిషేకం, అర్చన వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి నవవిధ అభిషేకాలు నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ప్రైవేటు కూలీలతో పారిశుధ్య పనులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్!!



మురికి కాల్వలను శుభ్రం చేస్తున్న కూలీలు

బాన్సువాడ: పట్టణంలో గతకొంత కాలంగా అస్తవ్యస్తంగా పారిశుధ్యం, తాగునీటి సమస్య, విద్యుత్ దీపాల అలంకరణ విషయంలో గ్రామపంచాయతీ పూర్తిగా గాడి తప్పిందని గతకొన్ని రోజులుగా ఆంధ్రజ్యోతి జిల్లా ఎడిషన్‌లో వార్తలు ప్రచురితం అయిన విషయం పాఠకులకు విధితమే. దీంతో గ్రామపంచాయతీ సర్పంచ్ దొన్కంటి వాణి, ఈవో రమేష్ ప్రైవేటు కూలీలతో బుధవారం మురికి కాల్వలను శుభ్రం చేయించారు. పట్టణంలోని ఒకటో వార్డులోని అన్ని మురికి కాలువలను 20మంది ప్రైవేటు కూలీలతో శుభ్రం చేయించారు. ప్రతీరోజు ప్రైవేటు కూలీలతో డ్రైనేజీలు శుభ్రం చేయించి రెండు రోజుల్లోగా చెత్త కుప్పను తొలగించి కాలనీలను శుభ్రం చేయిస్తామని సర్పంచ్ తెలిపారు.

నిజాంసాగర్‌లో ఆక్రమణదార్ల షెడ్ల తొలగింపు

నిజాంసాగర్: మండల కేంద్రంలోని బస్‌స్టేషన్ ఆవరణలో ఎలాంటి అనుమతులు లేకుండా పదిహేను ఏళ్ల క్రితం షెడ్లను వేసుకోని చిరు వ్యాపారాలు చేస్తున్న వ్యాపారస్థులపై గ్రామపంచాయతి కోరడా ఝులిపింది. గ్రామపంచాయతి పాలకవర్గం ఇట్టి షెడ్లను జూలై 10వతేది నాటికి తొలగించాలని హుకుం జారీ చేశారు. దీంతో చిరు వ్యాపారస్థులు వేసుకున్న షెడ్లలో ఆరింటిని తొలగించారు. మరోమూడు చిరు వ్యాపారస్థుల షెడ్లను గ్రామపంచాయతి పాలకవర్గం ప్రొక్లయినర్‌తో బుధవారం తొలగించారు. 198సర్వే నంబర్ బస్‌స్టేషన్ నుంచి నిజాంసాగర్ డ్యాంకు వెళ్లెదారిలో 10ప్లస్10లో షెడ్లను ఏర్పాటు చేసుకుని వ్యాపారం కొనసాగిస్తున్నారు. అసలు ఈ సర్వేనంబర్‌పై రెవెన్యూ, గ్రామపంచాయతీలదేనేనా? అంతుపట్టడం లేదు. ఇటీవల రెవెన్యూ అధికారులు షెడ్లను తొలగించరాదంటు ఆర్డీవో అధికారులకు సూచించారు. ఈ విషయమై నిజాంసాగర్ తహసీల్దార్‌ను వివరణ కోరగా గ్రామపంచాయతి పాలకవర్గం వాటిని తొలగిస్తున్నారని సమాధానమిచ్చారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

● నవ భారత నిర్మాణానికి యువతే కీలకం ● ఎక్సైజ్ సీఐ సాయన్న



అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ

బాన్సువాడ: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, నవ భారత నిర్మాణానికి యువతే కీలకమని బాన్సువాడ ఎక్సైజ్ సీఐ సాయన్న అన్నారు. బుధవారం మండలంలోని ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాల వాడకంపై కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తుపదార్థలైన సిగరేట్, గుట్కా, తంబాకు, డ్రగ్స్, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలను యువత స్వీకరించకుండ దూరంగా ఉండాలని ఆయన సూచించారు. మత్తు పదార్థాలకు బానిస అయితే జీవితం నాశనమవుతుందన్నారు. ఇప్పటికైనా యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండి నవ భారత నిర్మాణానికి పాటు పడాలని ఆయనసూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.. నరేందర్, ప్రిన్సిపాల్ రాంసుబ్బారెడ్డి, ఎస్ఐలు నాగభూషణం, నరేంధర్‌నాథ్, అధ్యాపకులు ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతుల ఆవిష్కరణ..

రాష్ట్ర ప్రభుత్వం మత్తుపదార్థాల నిషేదంపై ఉక్కుపాదం మోపనున్న సందర్భంగా ప్రభుత్వం ద్వారా జారీచేసిన మత్తుపదార్థ నిషేద గోడప్రతులను ఎస్ఆర్ఎన్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎక్సైజ్ సీఐ సాయన్న, కళాశాల ప్రిన్సిపాల్ డా. రాంసుబ్బారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఆంజనేయస్వామి.. కరుణ చూపవయా..

బాన్సువాడ టౌన్: ఆంజనేయ..కరుణ చూపవయా... అంటు పిట్లం మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన 51మంది భక్తులు వర్షాలు కురిపించాలని జిల్లాలోని 51 హనుమాన్ మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా బుధవారం బాన్సువాడ పట్టణానికి 25బైకులతో ర్యాలీగా తరలి వచ్చి పాత బాన్సువాడ హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

'చిన్నారులకు రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలి'

మద్నూర్: పిల్లల్ని ప్రాణాంతకమైన తట్టు, పొంగు నుంచి రక్షించే టీకా వ్యాక్సిన్ రుబెల్లా పిల్లలకు వేయించాలని పెద్దశక్కర్గ ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ ప్రిసిల్లా సూచించారు. బుధవారం పెద్దశక్కర్గ గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో రుబెల్లా వ్యాక్సిన్పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు వారికి రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. ఈ నెల 17 నుంచి ఆరోగ్య ఉపకేంద్రాలలో, అంగన్వాడిలలో ఈ టీకాలు వేయడం జరుగుతుందన్నారు.

ఇంటర్వ్యూ

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



డా. శ్రీనివాస్గుప్తా, పీహెచ్సీ పెద్దకొడాప్గల్

ఆంధ్రజ్యోతి: ప్రాథమికఆరోగ్య సెంటర్లో సరిపడా సిబ్బంది ఉన్నారా?

డాక్టర్: పీహెచ్సీలో ఆరోగ్య సూపర్వైజర్, స్టాఫ్ నర్స్లు, సిబ్బంది కొరత ఉంది.

ఆంధ్రజ్యోతి: సీజనల్ వ్యాధులు ప్రజలకు సోకకుండా చర్యలు చేపడుతున్నారా?

డాక్టర్: ఏఎన్ఎం అంగన్వాడి ఆశాలకు అవగాహన కల్పించి, ఇంటింటికి మందులు పంపిణీ చేశాం.

ఆంధ్రజ్యోతి: పీహెచ్సీలో గర్భిణుల ప్రసవాలు జరుగుతున్నాయా?

డాక్టర్: పీహెచ్సీలో ప్రతీనెల 10 నుంచి 15వరకు ప్రసవాలు జరుగుతున్నాయి. కేసీఆర్ కిట్లను కూడా అందజేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: చిన్నారులు, నట్టల, తట్టువ్యాధి బారిన పడకుండా ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారు ?

డాక్టర్: 10న నట్టలనివారణ, 17న తట్టు వ్యాధి నివారణ మందులు చిన్నారులకు పంపిణీ చేయడం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: ప్రజలు ఆరోగ్యం పట్ల ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి?

డాక్టర్: ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి. కాచి చల్లార్చివడబోసిన నీళ్లను తీసుకోవాలి. శరీరంలో ఎలాంటి మార్పులు కనపడిన డాక్టర్ను సంప్రదించాలి.

బిచ్కుందలో అధ్వానంగా మురికికాల్వలు



14వ వార్డులో డ్రైనేజీ నిర్మాణాలు లేని మురికి కాల్వలు ఇలా..

బిచ్కుంద: మండల కేంద్రంలోని 14 వ వార్డులో మురికికాల్వలు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ వార్డులో మురికి కాల్వలు నిర్మాణం చేపట్టకపోవడంతో వర్ష కాలంలో వర్షపునీరు మురికి కాల్వల గుండా ప్రవహించి కాలనీ ప్రజలు రోడ్డుపై నడవలేని పరిస్థితి ఏర్పడుతుంది. సర్పంచు ఎన్నికలలో ఓట్లు కోసం 14 వవార్డులో ఇంటింటికి మురికి నీటిలో ప్రచారం చేసిన ప్రజాప్రతినిధులు, ఎన్నికల తర్వాత ముందుగా కాలనీలో డ్రైనేజి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు పట్టించుకోకపోవడంపై కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ వర్షాకాలంలో రోడ్డుపై వర్షపునీటితో ప్రవహించే మురికినీటితో ఇబ్బందులు పడుతున్న, గ్రామపంచాయతీ, మండల సమావేశాలలో 14వ వార్డులో డ్రైనేజీల నిర్మాణానికి తీర్మానాలు చేస్తున్నారే తప్పా పనులు మాత్రం ప్రారంభించడం లేదని కాలనీప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించివచ్చి 14వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన నిధులతో 14వ వార్డులో మురికి కాల్వల, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని కాలనీ ప్రజలు కోరతున్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పొడగింపు

బిచ్కుంద: నిరుద్యోగ షెడ్యూల్ కులాల వారికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాల పొందడానికి 15వ తేది వరకు దరఖాస్తులు చేసుకునే గడువు పెంచడం జరిగింది. ఎంపీడీవో సాయిబాబా అన్నారు. ఆన్లైన్ దరఖాస్తు చేసుకోని వాటిని ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

ఉపాధి కూలీలకు బ్యాంక్ అకౌంట్ తప్పనిసరి

బిచ్కుంద: జాతీయ మహాత్మాగాంధీ ఉపాధిహామీలో జాబ్కార్డు కలిగిన కూలీలందరు తప్పకుండా బ్యాంక్అకౌంట్ కలిగి ఉండాలని ఎంపీడీవో అన్నారు. ఉపాధి హామీలో పని చేసిన కూలీలకు ఇక నుంచి పోస్టాఫీసు ద్వారా డబ్బులు ఇవ్వబోమని, అందుచేత ప్రతీ ఒక్కరు బ్యాంక్ఖాతా తెరిచి ఎంపీడీవో కార్యాలయంలో గానీ, ఉపాధి హామీ పీల్డ్ అసిస్టెంట్కు అందజేయాలని తెలిపారు. బ్యాంక్ అకౌంట్ లేని కూలీలకు పనిచేసిన డబ్బులు రావని అందుకోసం అకౌంట్ కలిగిన వారికి నేరుగా చేసిన పనికి ఖాతాలో జమచేయడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

గ్రామాల్లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

జుక్కల్: మండలంలోని పెద్దఎడ్గి గ్రామంలో బుధవారం అంగన్వాడీకేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ తల్లిపాల గురించి వివరించారు. అంగన్వాడీకేంద్రాల్లో తల్లుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రమ్యాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రమీల, పుష్ప, యమున తదితరులు పాల్గొన్నారు.

పిట్లం మండలంలో..

పిట్లం: తల్లిపాలు తాగిస్తే పుట్టిన చిన్నారులు ఆరోగ్యవంతులుగా ఉంటారని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు అనురాధ అన్నారు. ఆమె అన్నారంకలాన్ అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా గర్భిణులు బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. పుట్టిన శిశువుకు ముర్రిపాలు తప్పనిసరిగా పట్టాలని, 6నెలల వరకు శిశువులకు తల్లిపాలు పట్టితే శిశువులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. మహిళలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని కోరారు. గర్భవతులు ప్రసవాలను ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో చేసుకుంటే అమ్మఒడి వర్తించి కేసీఆర్ కిట్ లభిస్తుందని అన్నారు. ప్రతీ శిశువుకు



పెద్దఎడ్గిలో తల్లిపాల వారోత్సవాల దృశ్యం

ఎత్తు, బరువు ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, అంగన్వాడీ సెంటర్లో పంపిణీ చేసే పౌష్టికాహారంతో మహిళలు ఆరోగ్యవంతులుగా ఉంటారని పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో ఏఎన్ఎం స్వప్న, ఆశా వర్కర్ సత్యవతి, మహిళలు పాల్గొన్నారు.

మద్నూర్ మండలంలో..

మద్నూర్: మండలంలోని పెద్ద శక్కర్గ అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్ మాట్లడుతు అమ్మపాలలో పోషకాలు ఉంటాయని ఆమె తెలిపారు.

వరిసాగు తెగుళ్లపై ఏవో పరిశీలన



పంట తెగుళ్లను పరిశీలిస్తున్న ఈవో

పిట్లం: మండలంలో రైతులు సాగు చేస్తున్న వరి సాగులో తెగుళ్లు తీవ్రంగా వస్తున్నాయని రైతులు తెలపడంతో బుధవారం వ్యవసాయశాఖ అధికారి కిషన్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. మండలంలో తిమ్మానగర్ గ్రామంలో సింగిల్విండోచైర్మన్ శ్రీఖర్రెడ్డి వ్యవసాయ పొలాన్ని పరిశీలించారు. విత్తన సమస్యతో సాగు చేస్తున్న వరి ఈవిధంగా ఉందని అన్నారు. వరిసాగు పెరుగుదలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. మండలంలో రైతులు వరిసాగు పంటపై ఏవైన సమస్యలు ఉన్నట్లయితే వ్యవసాయశాఖ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ పరిశీలనలో ఏఈవో ప్రదీప్, రైతులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపుల షెడ్ల తొలగింపు

మద్నూర్: గ్రామ పంచాయతీ పరిధిలోని స్థలాల్లో రోడ్లకు ఇరువైపుల అక్రమంగా వేసుకున్న షెడ్లను ప్రొక్లేయిన్లతో తొలగించారు. బుధవారం మండల కేంద్రలోని సోనాలా చౌరస్తా నుంచి లక్ష్మీనారాయణ మందిరం వరకు ఇరువైపులా అక్రమంగా ప్రభుత్వ స్థలాల్లో వేసుకున్న షెడ్లను పోలీసుల సహకారంతో తొలగించారు. కొన్ని సంవత్సరాలుగా అక్రమంగా షెడ్లు వేసుకున్న వారికి గ్రామపంచాయతీ వారు నోటీసులను జారీ చేశారు. 80శాతం మంది తమకు వచ్చిన నోటీసులతో స్వచ్ఛందంగానే షెడ్లు తీసేసుకున్నారు. మరో 20శాతం తమ షెడ్లు తీయకపోవడంతో గ్రామ పంచాయతీ వారు పోలీసులు సహకారంతో ప్రొక్లేయిన్లు పెట్టి తొలగించారు.

రోడ్డున పడ్డ వ్యాపారులు ..

రోడ్డు పక్కనే వ్యాపారాలు చేసుకుంటున్న వారి షెడ్లను తొలగించడంతో వ్యాపారులు రోడ్డున పడ్డారు. అధికారులు రోడ్డు పక్కనే స్థలం కేటాయించినట్లయితే వ్యాపారం చేసుకుంటామని వారు పేర్కొన్నారు. తమ వ్యాపారాన్ని, జీవనోపాధిని నష్టపోతామని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.



మద్నూర్లో పొక్లెయినర్తో షెడ్లు తొలగిస్తున్న దృశ్యం

చిల్లర్గిలో విద్యార్థుల కొరత

పిట్లం: మండలంలోని చిల్లర్గి ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థుల కొరత నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గకుండా చూడాలనే ఉద్దేశంతో ప్రొఫెసర్ జయ శంకర్ బడి-బాట కార్యక్రమం ప్రారంభించారు. అయినప్పటికి చిల్లర్గి ఉర్దూ మీడియం పాఠశాలలో మాత్రం 10మంది విద్యార్థులను మించి లేకపోవడం, వీరితోనే ఉపాధ్యాయులు సరిపెట్టుకుపోతున్నారు. మండలంలో 20మంది విద్యార్థులు లేని పాఠశాలలు 10ఉన్నట్లు ఎంఈవో దేవిసింగ్ తెలిపారు. మండలంలో సిద్దాపూర్ తండాలో 12విద్యార్థులు, సిద్దాపూర్ గ్రామంలో 16, తిమ్మానగర్తండాలో 12మంది, విద్యార్థులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.



విద్యార్థుల కొరత ఉన్న ఉర్దూ పాఠశాల

అన్నబాహుసాఠే జయంతి వేడుకలు



బాహుసాఠే జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

జుక్కల్: మండలంలోని గుండూర్ గ్రామంలో బుధవారం అన్న బాహుసాఠే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అన్న బాహుసాఠే 97వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పెద్దలు యువకులు పూలమాల వేసి, టెంకాయలను సమర్పించి జరుపుకున్నారు. జిల్లా టీఎస్ఎస్ఎఫ్ కన్వీనర్ మాట్లాడుతూ బాహుసారి జీవిత చరిత్రను వివరించారు. అన్న బాహుసాఠె జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బస్వంత్ శెట్కార్, యువకులు బాలాజీ, రమేష్ యాదవ్, సంజయ్, శివరాజ్, సతీష్, మల్లేష్, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

785హ్యాబిటేషన్లకు డిసెంబర్ నాటికి తాగునీరు

● మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్

నిజాంసాగర్: బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి బోధన్ నియోజకవర్గాల్లోని 785 హ్యాబిటేషన్లకు డిసెంబర్ నాటికి ఇంటింటా తాగునీరు అందిస్తామని రాష్ట్ర మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ జగన్మోహన్రెడ్డి తెలిపారు. బుధవారం నిజాంసాగర్ మండలం అరెపల్లి గ్రామ సమీపంలో నిర్మాణం అవుతున్న బేసిక్ ట్యాంకు, నిజాంసాగర్ ప్రధాన కాలువ వద్ద నిర్మాణం అవుతున్న పైపులైన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 1300కోట్ల వ్యయంతో 785 హ్యాబిటేషన్లలో పైపులైన్ నిర్మాణం 75 శాతం పూర్తయిందని, 8లక్షల 50వేల 755 మంది జనాభాకు ఇంటింటా వంద లీటర్ల తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎస్ఈ చక్రవర్తి, ఈఈ చౌదరిబాబు తదితరులు పాల్గొన్నారు

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?
ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్



5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మాలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటా(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?
ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ
డి) శిఖాశర్మ



24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని పుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?
ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)



37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

		13) ఎ	20) బి	27) సి	34) సి
1) సి	7) సి	14) డి	21) సి	28) సి	35) ఎ
2) డి	8) ఎ	15) బి	22) డి	29) బి	36) బి
3) బి	9) డి	16) డి	23) డి	30) డి	37) బి
4) సి	10) ఎ	17) బి	24) బి	31) బి	38) డి
5) డి	11) సి	18) సి	25) బి	32) ఎ	39) సి
6) సి	12) డి	19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

సింగరేణి కాలరీస్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- **బదిలీ వర్కర్ కేటగిరీ 1 (అండర్ గ్రౌండ్)** పోస్టుల భర్తీకోసం షెడ్యూల్డ్ తెగలకు చెందిన పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకించారు.

మొత్తం ఖాళీలు: 665
అర్హత: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: పదోతరగతి స్థాయిలో నిర్వహించే రాత పరీక్ష ద్వారా
మాధ్యమం: తెలుగు
వేతనం: రోజుకి రూ.604.33
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 7 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
చిరునామా: జి. ఎం(పర్సనల్), ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రిక్రూట్‌మెంట్ సెల్, కొత్తగూడెం కాలరీస్ - 507101, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, తెలంగాణ.
వెబ్‌సైట్: www.scclmines.com

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.

ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబిహెచ్


న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.


మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these

6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$

12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$

13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$

14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$

15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travelled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km

2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$

3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)\%$
$= 54.28\% \gg 54\%$

4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)\%$
$= 64.28\% \gg 64\%$

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr

6. (1) By Alligation method

Mobile + 25%　　Laptop – 15%
+5%
[5–(–15)] = 20%　　[25 –5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
$= 20 : 12 : 9$
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900

8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day

9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
$= 4050$
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000

10. (3) Average marks of 100 students = 40
Total marks $= 40 \times 100 = 4000$
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a + 7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a + 10) - 3(a + 10) = 0$
$\Rightarrow (a - 3)(a + 10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$

12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a - 3) - 14(a - 3) = 0$
$\Rightarrow (6a - 14)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b + 3) + 7(b + 3) = 0$
$\Rightarrow (6b + 7)(b + 3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$

13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$

14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a - 3) - 12(a - 3) = 0$
$\Rightarrow (5a - 12)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b - 12) - 6(5b - 12) = 0$
$\Rightarrow (5b - 6)(5b - 12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$

15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a + 6) + 27(a + b) = 0$
$\Rightarrow (9a + 27)(a + 6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 1\,2 = 0$
$\Rightarrow b(b - 4) + 3(b - 4) = 0$
$\Rightarrow (b + 3)(b - 4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబిఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

గొర్రెల పంపిణీలో దళారుల దందా !

● రీసైక్లింగ్ పేరిట మన గొర్రెలను మనకే విక్రయిస్తున్న అక్రమార్కులు



ఆంధ్రజ్యోతి,కామారెడ్డి: జిల్లాలో గొర్రెల పంపిణీ పథకంలో దళారులు, సంబంధిత అధికారులు కొత్త దందాకు తెరలేపారు. రీసైక్లింగ్ పేరిట మన జిల్లా గొర్రెలను పక్క రాష్ట్రాల్లో మనకే అమ్ముతూ దందాను దర్జాగా కొనసాగిస్తూ లక్షలు దండుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకానికి కేటాయిస్తున్న కోట్లాది నిధులను జిల్లాలోని కొందరు అక్రమార్కులు పక్కదారి పట్టిస్తున్నట్లు సమాచారం. గొల్లకుర్మలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ మాంసం ఉత్పత్తిలో రాష్ట్రాన్ని ముందుంచాలనే ప్రభుత్వ లక్ష్యం దళారులకు, కొందరు అధికారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ప్రభుత్వ సహాయం భారీగా ఉండడంతో లబ్ధిదారులు సైతం ఎంతో కొంత ఇచ్చేందుకు ముందుకు వస్తుండడం, కేటాయించిన రాష్ట్రాలకు సంబంధించి జిల్లాలో గొర్రెల కొరత ఉండడంతో దళారులు ఈ కొత్త దందాకు తెరలేపారు. జిల్లా సరిహద్దు రాష్ట్రాలైన కర్నాకటలో బీదర్, గుల్బర్గ, మహారాష్ట్రలోని నాందేడ్, పర్బని జిల్లాల్లో దళారులు సంబంధిత శాఖ అధికారులతో జతకట్టి బోగస్ కార్డులను సృష్టిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో గొర్రెల కాపర్ల నుంచి తక్కువ ధరకు గొర్రెలను కొనుగోలు చేసి పక్క రాష్ట్రంలో కొనుగోలు చేస్తున్నట్లు రికార్డులు సృష్టిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు కామారెడ్డి జిల్లాలో 1,223 గొర్రె యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పక్క రాష్ట్రాల్లోని జిల్లాల నుంచి కొనుగోలు చేసిన గొర్రెలకు గాను రూ.13.57 కోట్ల డబ్బులను పేఅకౌంట్ చెక్కు రూపేనా చెల్లించారు. ఈ నిధుల్లో నుంచి చాలా మట్టుకు డబ్బులు దళారులు, కొంత మంది అధికారుల మధ్య చేతులు మారినట్లు విమర్శలు వస్తున్నాయి.

● జిల్లాలో 1,223 గొర్రెల యూనిట్ల పంపిణీ..

గొల్లకుర్మలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల కిందట లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 1,223 గొర్రెల యూనిట్లను సంబంధిత శాఖ అధికారులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 8,640 గొర్రెల యూనిట్ల లక్ష్యంగా ఎంచుకున్నారు. యూనిట్లకు సంబంధించిన రూ.21.12 కోట్ల నిధులను కలెక్టర్ పేరిట ప్రభుత్వం విడుదల చేసింది. ఈ లక్ష్యాన్ని పది నెలల్లో అధికారులు పూర్తి చేసి లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా గొర్రెలను ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందజేయాలని ప్రభుత్వం నిబంధనలను విధించింది. దీంతో పక్క రాష్ట్రాలైన కర్నాకటలోని బీదర్, గుల్బర్గ, మహారాష్ట్రలో నాందేడ్, పర్బని జిల్లాలను గొర్రెల కొనుగోళ్లకు కేటాయించారు. ఆ రాష్ట్రాలలో సంబంధిత శాఖ అధికారులు గొల్లకుర్మలతో తిరుగుతూ గొర్రెలను కొనుగోలు చేస్తూ జిల్లాలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ వస్తున్నారు. జిల్లాలో మద్నూర్‌లో 240 యూనిట్లు, రామారెడ్డిలో 323, భిక్కనూరులో 174, బాన్సువాడలో 304, లింగంపేట్‌లో 30, మాచారెడ్డిలో 36, జుక్కల్‌లో 75, నసురుల్లాబాద్‌లో 41యూనిట్లను పంపిణీ చేశారు.

● నిధులను పక్కదారి పట్టిస్తున్న దళారులు..

గొర్రెల పంపిణీ పథకం కింద జిల్లాలోని లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున గొర్రెలను పంపిణీ చేసేందుకు పక్క రాష్ట్రాల్లో కొనుగోలు చేయడంలో దళారులే కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ పథకాన్ని దళారులు ఆసరాగా చేసుకొని కొందరు అధికారులతో జతకట్టి కొత్త దందాకు తెరలేపినట్లు తెలుస్తుంది. గొల్ల కుర్మలను ప్రోత్సహించేందుకు అర్హులైన వారికి 20 గొర్రెలు, ఒక పొట్టేలుతో ఒక యూనిట్ ధర రూ.1.20 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయంచింది. అందులో రూ.31వేలు లబ్ధిదారుడు చెల్లించాల్సింది ఉంటుంది. మిగితాది ప్రభుత్వం సబ్సిడీ కింద అందజేస్తోంది. ఈ పథకం కింద గొర్రెలను పంపిణీ చేసేందుకు అధికారులు డ్రా పద్ధతిన లబ్ధిదారులను ఎంపిక చేశారు. గొర్రెలను పక్క రాష్ట్రాలైన మహారాష్ట్రలోని నాందేడ్, పర్బని, కర్నాటకలో బీదర్, గుల్బర్గ జిల్లాల నుంచి కొనుగోలు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ జిల్లాలు కామారెడ్డి జిల్లా సరిహద్దు ప్రాంతాలు కావడంతో దళారులు సులువుగా అక్కడికి వెళ్తూ క్రయవిక్రయాలు చేస్తుంటారు. ఈ పథకం అమలులోకి రావడంతో నాందేడ్, పర్బని, బీదర్, గుల్బర్గ జిల్లాల్లో గొర్రెల ధరలకు విపరీతంగా పెరిగాయి. దీంతో దళారులు స్థానికంగా గొర్రెల కొరతను సృష్టించారు. కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, కామారెడ్డి డివిజన్‌లో గల దళారులు సంబంధిత అధికారులతో జతకట్టి కొత్త ఎత్తు వేశారు. కామారెడ్డి జిల్లాలో ఉన్న గొర్రెలను తక్కువ ధరకు కొనుగోలు చేసి నాందేడ్, పర్బని, బీదర్, గుల్బర్గలోని రైతులకు చేరవేస్తున్నట్లు సమాచారం. అక్కడ బోగస్ రైతులను సృష్టించి వారి ఆధార్ కార్డులను సేకరించి వారి పేరిట బ్యాంకు ఖాతాలను తీయిస్తూ లక్షల రూపాయలను దండుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలా దళారులు ఒక్కో యూనిట్‌పై రూ.15వేల నుంచి రూ.20వేల వరకు దండుకుంటున్నట్లు సమాచారం.

● పథకం పై నిఘా పెట్టాల్సిందే..

దళారులు, కొందరు అధికారులు నిధులను పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో నిఘా పెట్టాల్సిన అవసరం నెలకొందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. గొర్రెల కొనుగోళ్లకు కేటాయించిన పక్క రాష్ట్రాల్లోని జిల్లాల్లో గొర్రెల కొరతను సృష్టిస్తూ పథకం నిధుల దుర్వి నియోగానికి పాల్పడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. కేటాయించిన రాష్ట్రాల్లో కొనుగోలు చేసిన గొర్రెల కాపర్ల నుంచి వివరాలు సేకరించి విచారణ జరిపితే అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

అక్రమాలు జరగకుండా చూస్తున్నాం..



గొర్రెల పంపిణీ పథకంలో అక్రమాలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నాం. జిల్లాలో ఇప్పటి వరకు 1,223 గొర్రెల యూనిట్లను పంపిణీ చేశాం. పక్క రాష్ట్రాలకు తీసుకెళ్లి వాటిని తమ అధికారులు కొనుగోలు చేయడానికి ఆస్కారం లేదు. జిల్లా నుంచి గొర్రెలు ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా మద్నూర్‌లో చెక్ పోస్టును ఏర్పాటు చేశాం. కొనుగోలు గొర్రెలకు వెంటనే ఇన్సూరెన్సు ట్యాగింగ్ చేస్తున్నాం.

- రమేష్‌కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, కామారెడ్డి

పొల్కంపేట రహదారిపై కూలిన వంతెన

● నిలిచిన రాకపోకలు

లింగంపేట : అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల పట్టింపు లేక శిథిలావస్థకు చేరిన వంతెన కూలిపోయింది. పెద్ద ప్రమాదం తప్పినప్పటికీ గ్రామానికి రాకపోకలు నిలిచిపాయాయి. మండలంలోని పొల్కంపేటకు వెళ్లే రహదారిపై బుధవారం ఒక టిప్పర్ వెళ్లుతున్న సమయంలో బ్రిడ్జీ కూలిపోయింది. పెద్దప్రమాదం తప్పిందని గ్రామస్థులు పేర్కొన్నారు. పొల్కంపేట సమీపంలో రహదారిపై సీత్వాగె వద్ద నిర్మించిన బ్రిడ్జీ గతసంవత్సరమే పూర్తిగా శిథిలమైంది. బ్రిడ్జీకి మరమ్మతులు చేయాలని గ్రామస్థులు పలుమార్లు అధికారుల దృష్టికి తెచ్చినా అధికారులు పట్టించుకోకపోవడంతో బ్రిడ్జీ పూర్తిగా కూలిపోయింది. దీంతో పొల్కంపేట, పొల్కంపేటతండా, కొత్తపల్లి, రాజ్‌పేట గ్రామాలకు మండలం నుంచి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కనీసం గ్రామాలకు ఆర్టీసీ బస్సుకాదుకదా అటోలు సైతం వెళ్లడానికి అవకాశం లేకుండా పోయిందని ఆయా గ్రామాల ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల క్రితం పత్రికల్లోని వార్తలను చూసి అధికారులు బ్రిడ్జీని పరిశీలించి తాత్కాలిక మరమ్మత్తులు చేస్తామని చెప్పి పట్టించుకోలేదని వారు అంటున్నారు. వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని, రాకపోకలు సాగేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



పొల్కంపేట్ సమీపంలో కూలిన వంతెన

రాష్ట్రంలో 70 కోట్ల చేప పిల్లలను పెంచడమే లక్ష్యం

● వీసీలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

కామారెడ్డి: ఈ సంవత్సరం రాష్ట్రంలో 70 కోట్ల చేప పిల్లలను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. బుధవారం నిర్వహించిన వీడియోకాన్ఫరెన్సులో ఆయన జిల్లా అధికారులతో మాట్లాడారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతీ అధికారి కృషి చేయాలన్నారు. ఇందుకు గాను 77 జలాశయాలు, 647 ట్యాంకులు, 468 కుంటులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. చేప పిల్లల సైజ్, బరువు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గొర్రెల పంపిణీ వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇప్పటికే లబ్ధిదారులకు పంపిణీ చేసిన గొర్రెలకు వ్యాధులు రాకుండా ముందుస్తుగానే టీకాలు వేయించాలని సూచించారు. వీడియోకాన్ఫరెన్సులో కలెక్టర్ సత్యనారాయణ, రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

ముర్రు పాలు బిడ్డకు శ్రేయస్కరం ..

ముర్రు పాలు బిడ్డకు శ్రేయస్కరమని కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. కలెక్టరేట్‌లోని జనహిత సమావేశపు హాల్‌లో బుధవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశువు జన్మించిన నాటి నుంచి 24 నెలల వరకు తల్లిపాలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్పీ శ్వేతారెడ్డి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి రాధమ్మ, సుష్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

● సర్వే వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు సమగ్ర సర్వేకు సంబంధించిన వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సత్యనారాయణ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సమగ్ర సర్వేకు సంబంధించి మా భూమి... మా పంట పోర్టల్‌లో రైతు వారి సర్వే వివరాలను నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో వ్యవసాయ అధికారి నాగేంద్రయ్య పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్‌లో తహసీల్దార్లు, ఎంపీడీవోలతో పలు అంశాలపై సూచనలు చేశారు.